## జాతిపితకు నివాళి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఉమేష్, ఎంఈఓకే .నరసింహ, సూపరింటెండెంట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

# నల్లగొండ

మంగళవారం | ఫిబ్రవరి 04, 2025 | www.navatelangana.com


# పల్లెపోరుకు ... సిద్ధం



పల్లెల్లో పంచాయతీ ఎన్నికల వేడి మొదలైంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈనెల 15లోపు సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడంతో సర్పంచి పదవి ఆశావహుల సందడి పెరిగిపోయింది. పంచాయతీలో నెగ్గేందుకు వివిధ రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ పదవిని దక్కించుకోవాలని యువత ఆసక్తిగా ఎదురుచూస్తోంది. గ్రామాల్లో ప్రజలను ఆప్యాయతతో పలకరింపులు మొదలయ్యాయి. గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీకాలం ముగిసిపోవడంతో ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక అధికారుల పాలనలోనే పల్లెలు కాలం వెలదీస్తున్నాయి. ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించడమే ఆలస్యం ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ఇప్పటికే గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం కాగా, రిజర్వేషన్ల వారిగా ఖరారు కావాల్సి ఉంది.

## రిజర్వేషన్లపై టెన్షన్

- పెరిగిన ఆశావహుల సందడి
- పంచాయతీలో నెగ్గేందుకు వ్యూహాలకు పదును
- ప్రజలను ఆప్యాయతతో పలకరింపు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో గ్రామపంచాయతీలో స్థానిక ఎన్నికల సందడి మొదలయ్యింది. ఆశావహులు గ్రామాల్లో ప్రజలతో పలకరింపులు ప్రారంభించారు. దేవరకొండ నియోజకవర్గంలోని 215 గ్రామ పంచాయతీలలో1750 వార్డులలో ఎన్నికలు జరగనున్నాయి. అయితే పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా లేక కొత్త రిజర్వేషన్లు ప్రకటించి మారుస్తారా అనేదానిపై సంసిద్ధంలో నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు. గ్రామాలలో సామాజిక వర్గాలను బట్టి రిజర్వేషన్లను అంచనా వివిధ రాజకీయ పార్టీల నాయకులు వేసుకుంటున్నారు. రిజర్వేషన్ల విషయం తెలిస్తే గ్రామాల్లో పోటీ చేయడానికి రాజకీయ నాయకులు సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండడంతో నాయకుల టెన్షన్ మొదలయ్యింది. ప్రస్తుతం ఉన్న పార్టీలో ఉండాలా లేదా వేరే పార్టీలో జంప్ కావాలా అనే సంసిద్ధంలో కొంతమంది రాజకీయ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఆలోచనలో పడ్డట్లు చర్చలు జరుగుతున్నాయి. గ్రామాల్లో కొంతమంది పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు ఓటర్ల ను పలకరిస్తున్నారు. గ్రామ కూడళ్లలో, చాయ్ హోటల్ వద్ద పంచాయితీ ఎన్నికల విషయంపై జోరుగా చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయో లేదోనని భావిస్తూనే మరోవైపు కీలక నేతలు సర్పంచులుగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు.పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో ఆ పార్టీలో నాయకులు స్థానిక సంస్థ పై ఎన్నికల జోస్ పెంచుకున్నారు. గతంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలుగా ఎక్కువమంది బీఆర్ఎస్‌కి చెందిన వారు గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీకి పనిచేసిన వారు ఈసారైనా స్థానిక ఎన్నికలలో తమకు పదవి యోగం ఉంటుందని ఆశ లో ఉన్నారు. సర్పంచి, ఎంపీటీసీ,జెడ్పీటీసీ పదవులపై ఆశలు పెంచుకొని వివిధ పార్టీల నాయకులు పార్టీల పెద్దల మద్దతు కూడ గట్టుకునే ప్రయత్నంలో ఆశావాహులు ఉన్నారు.

**ఎవరికి కలిసోస్తుందో....**

అధికారంలో ఉన్న పార్టీ మద్దతు ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని ఆ పార్టీ నుంచి టికెట్ పొందేందుకు ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాలుగేండ్లు పాటు అధికారంలో ఉంటుంది. పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం కలిసొస్తుందని కాంగ్రెస్ లోని ఆశావాహులు ఉన్నారు. ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పంచాయతీ ఎన్నికలపై దృష్టి పెట్టింది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయకపోవడం వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తేనే స్థానిక ఎన్నికలలో పట్టు సాధిస్తామని ధీమాలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలలో వ్యక్తి ముఖ్యమని పార్టీ కాదని మరికొందరు వాదిస్తున్నారు. ఏ పార్టీ మద్దతుతో ఎవరెవరికి పోటీ ఉంటుందో గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే సర్పంచ్ నీకు, ఎంపీటీసీ నాకు అంటూ లెక్కలు

# దారులన్నీ చెరువుగట్టుకే..

- నేడు గణపతి పూజ, తెల్లవారుజామున స్వామివారి కల్యాణం
- ప్రజాసేవలో 900 మంది పోలీసులు : ఎస్పీ
- జాతరకు ప్రత్యేక బస్సులు : ఆర్ఎం
- సర్వం సిద్ధం చేశాం : ఈవో

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతున్న క్రమంలో దారులన్నీ చెరువుగట్టు చూపిస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన శివాలయాలలో చెరువుగట్టు ఒకటి. కోరుకున్న వారికి కొంగు బంగారం గా నిలుస్తుందని భక్తుల నమ్మకం. శివలింగాలలో చివరి స్వయంభు శివలింగంగా ప్రసిద్ధికెక్కిన చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబు అయింది. ఇప్పటికే దేవాదాయ శాఖ జిల్లా యంత్రాంగం, కలెక్టర్, ఎస్పీ , స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సారధ్యంలో లక్షలాదిగా భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టంగా స్వామివారి కల్యాణం ఎక్కడ జరగని తరహాలో శుద్ధ మాఘమాసంలో తెల్లవారుజామున శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి కల్యాణ తంతు నిర్వహిస్తారు..



**నేడు గణపతి పూజ, తెల్లవారు జామున స్వామివారి కల్యాణం**

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలలో మొదటగా గట్టు పైన గణపతి పూజ మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమౌతాయి. గణపతి పూజ ను తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు అష్టావధాని అల్ల వరపూ సుబ్రమణ్య శాస్త్రి చేతుల మీదుగా కంకణా ధారం చేసి ప్రారంభిస్తారు.. బుధవారం తెల్లవారుజామున లక్షలాది భక్తుల కులహాల మధ్య శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ నిర్వహించనున్నారు. కల్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

**ప్రజాసేవలో 900 మంది, పోలీసులతో పటిష్ఠ భద్రతా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ భద్రతా ఏర్పాటు చేశాం. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి సేవలో వస్తున్న భక్తులకు పోలీసులు సేవలో ఉంటారు. ఈ నెల 9 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల ఇబ్బందులు కలగకుండా ఐదుగురు డీఎస్పీలు, 25 మంది సిఐలు,93 మంది ఎస్సైలు 186 మహిళా సిబ్బందితో కలిపి మొత్తం 900 మందితో పటిష్ఠ భద్రతా పరమైన ఏర్పాట్లు భక్తులకు గుట్ట పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రెగ్యులరైజేషన్ చేస్తూ ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశాం. వాహనదారులు రోడ్డు పక్కన వాహనాలు ఆపి భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు, వాహనదారులు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలకు మాత్రమే పార్క్ చేసుకోవాలి. క్యూ లైన్ లో వెళ్లేందుకు భారికెడ్లు ఏర్పాటు చేశాం. దొంగతనాలు జరగకుండా నివారించుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గుట్ట పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నాం. దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ గాని డయల్ 100కి గాని సమాచారం అందించాలి.



**జాతరకు ప్రత్యేక బస్సులు : ఆర్టీసీ ఆర్ ఎం.కే జానీరెడ్డి**

శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ప్రయాణం సుగుమమం చేస్తూ రోజువారి ఆర్టీసీ బస్సులతో పాటు ప్రత్యేకంగా 20 బస్సులను నడుపుతున్నాం. నల్లగొండ రీజినల్ పరిధిలో సూర్యాపేట నల్లగొండ, దేవరకొండ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు ఉంటాయి. భక్తులు ప్రవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులో సురక్షితమైన ప్రయాణం చేయాలి.



**సర్వం సిద్ధం చేశాం. ఆలయ ఈవో సిరికొండ నవీన్ కుమార్**

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి చెరువుగట్టు దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశాం.

## పెరిగిన వేతనం బకాయిలు వెంటనే ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

పెరిగిన వేతనం బకాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. వీరికి ట్రాప్రా సంఘం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం 2021లో కార్మికులకు వేతనం పెంచిందని తెలిపారు. అప్పటి నుంచి జూన్ 2023 వరకు పెంచిన వేతనం ఇవ్వలేదని వెంటనే పెండింగ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సబ్బులు, దుస్తులు, తవల్స్, కొబ్బరి నూనె, చెప్పులు, బూట్లు, గ్లౌజులు ఇవ్వాలన్నారు. చనిపోయిన కార్మికులకు దహన సంస్కారాలకు రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు తిరుపతి రామ్మూర్తి, సీహెచ్ వెంకన్న, ట్రాప్రా జిల్లా నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణ, వాడపల్లి రమేష్, లక్ష్మీనారాయణ, మున్సిపల్ కార్మికులు మోహన్‌నాయక్, అబ్రహం, కళావతి, వెంకన్న, లింగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## హింసను ప్రేరేపించే మద్యం, మాదకద్రవ్యాలను నిషేదించాలి

నవతెలంగాణ-నకిరేకల్

హింసను ప్రేరేపించే మద్యం, మాదక ద్రవ్యాలను పూర్తిగా నిషేధించాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర డిమాండ్ చేశారు సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు వేధింపులు, గ్రహింస లాంటి నేరాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయన్నారు. మాదకద్రవ్యాలు తెలంగాణకు అడ్డాగా మారాయన్నారు. మద్యం గల్లిగల్లీకి వ్యాపించి ప్రజలను అనారోగ్యం బారిన పడేస్తుందన్నారు. మహిళలకు రక్షణగా ఎన్ని చట్టాలు వచ్చిన నేరాలను, పరువు హత్యలను నియంత్రించడంలో, రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు. మద్యం నిషేధంపై పి.ఓ.డబ్ల్యూ అనేక సంవత్సరాలు గా పోరాటం చేస్తుందన్నారు.



## పెద్దగట్టు నిధుల విడుదలపై యాదవ సంఘం హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి పొందిన పెద్దగట్టు (దురాజుపల్లి) జాతరకు ముఖ్యమంత్రి రూ.5కోట్లు మౌలిక వసతుల కోసం విడుదల చేసినందుకు కృషి చేసిన ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డికు యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం స్థానికంగా ఆసంఘం రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ దురాజుపల్లి జాతర ఈనెల 16న ప్రారంభమై 20న ముగుస్తుందన్నారు. ఈ జాతరకు అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, డిబిఆర్ యాదవ్, చిమట శ్రీనివాస్ యాదవ్, పొదిల వెంకన్న యాదవ్, గంగుల బిక్షం యాదవ్, మహేష్ యాదవ్, కొర్ర పిడత సురేష్ యాదవ్, జంగా లక్ష్మణ్ యాదవ్, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## 4వ వార్డులో చెత్తాచెదారం తొలగింపు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగవ వార్డ్ పటేల్ నగర్ లోని డ్రైనేజీలో కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూడికను తొలగిం చారు. అదేవిధంగా బస్టాండ్ ఎదురుగా ఉన్నటువంటి నర్సరీలో చెట్ల కు కర్రలు పాతిస్తూ డ్రైనేజీ లో ఉన్నటువంటి పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని మున్సిపల్ సిబ్బంది సహకారంతో శుభ్రం చేయించారు.

## మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నకిరేకల్


ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను రాష్టంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న నిర్వహించే లక్ష డబ్బులు వేల గొంతులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం జాతీయ నాయకులు మాచర్ల సైదులు ,ఉపాధ్యక్షులు బోడ సునీల్, ప్రతినిధులు మాచర్ల సుదర్శన్, గాదె రాజు, చిట్టి పాక్ అంజయ్య, చెట్టుపల్లి వెంకన్న, మాచర్ల ప్రతాప్, కారపాటి అంబేద్కర్, వేముల శ్రావణ్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఐసెట్ షెడ్యూలు ఆమోదం

- ఐసెట్ కన్వీనర్ ఆచార్య అల్వాల రవి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ ఉన్నత విద్యా మండలి వేదికగా జరిగిన సమావేశంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ సభ్యులు, విశ్వవిద్యాలయ ఉపకులపతులు, సెట్ కన్వీనర్ సభ్యులు చర్చించి షెడ్యూల్ను ఖరారు చేశారు. ఎంబీఏ ఎంసీఏ ప్రవేశాల కొరకు నిర్వహించనున్న ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2025 నోటిఫికేషన్ మార్చ్ ఆరవ తారీఖున విడుదల చేసి, జూన్ 8, 9 తారీకుల్లో ఆన్లైన్ విధానంలో





నిర్వహించనున్నారు. జనరల్ అభ్యర్థులకు 750 రూపాయలు, ఎస్సీ ఎస్టీ మరియు దివ్యాంగ అభ్యర్థులకు 550 రూపాయల దరఖాస్తు రుసుమును ఆమోదించినట్లు కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి, సభ్యులు ఆచార్య ఇటికాల పురుషోత్తం, ఎంజీయూ ఉపకులపతి, కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కమిటీ చైర్మన్ ఆచార్య కాజా అల్తా హుస్సేన్, ఆచార్య ఎస్.కె మసూద్, ఆచార్య శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు..

# పేదల వ్యతిరేక బడ్జెట్



- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ-చండూరు

కేంద్ర బడ్జెట్ పేదల వ్యతిరేక బడ్జెట్ అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం విమర్శించారు. సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి గతేడాది కేటాయించిన 63 వేల కోట్లు మాత్రమే ఉన్నాయని, ఇంకా అదనంగా పెంచలేదన్నారు. సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయల ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారని అందుకు పట్టణాల్లో కూడా ఉపాధి హామీ చట్టాన్ని ప్రారంభించాలని అనేకసార్లు సూచించాము కానీ ఆ ప్రస్తావనే తేలేదన్నారు. అంటే ఈ బడ్జెట్ ద్వారా ఉపాధి హామీ రంగాన్ని ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమవుతుందన్నారు. భవిష్యత్తులో రద్దు చేయబోయే ప్రమాదం కూడా ఉందని అర్థం అర్థమవుతుందన్నారు.రైతుల సమస్యల పైన, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా. రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారు. అయినా ప్రధాని ఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్ర అని అర్థమైందన్నారు. హైదరాబాదు నుండి విజయవాడ వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగైదు గంటల సమయం పడుతుంది. అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలని తెలుగు ప్రజలు కొట్లాడుతున్నా ఆ ఊసే బడ్జెట్ లో ఎత్తలేదన్నారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్ లా ఉందన్నారు. బీహార్ కు సంబంధించిన బడ్జెట్ లాగా ఉందన్నారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు కర్నాటి వెంకటేశం, పసుపుల చెన్నయ్య కర్నాటి యాదయ్య ఏడుకొండలు నవీను దుబ్బాక శంకర్ మంగ యాదయ్య. తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ అన్నారు. సోమవారం చండూరు మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీఐటీయూ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్ లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేదన



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు చిట్టి మల్లలింగయ్య రైతు సంఘం నాయకులు ఈరటి వెంకటయ్య, బొమ్మరగోని యాదయ్య, కెవిపిఎస్ నాయకులు బల్లెం స్వామి, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, నగేష్, నరేష్, సుమన్, శేఖర్, నరసింహ, జానీ, బిక్షం, చిరంజీవి, సత్యనారాయణ, సత్తయ్య, శ్రీనుఅంజి,ఆ రమేష్, కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



**నల్లగొండ :** కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదలను విస్మరించడాన్ని నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం తిప్పర్తి మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి మన్నెం బిక్షం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలని ప్రయివేటుపరం చేస్తూ పెట్టిన బడ్జెట్ గా ఉందన్నారు. ప్రభుత్వానికి పేద ప్రజలు ప్రభుత్వ సంస్థల మీద కంటే ప్రైవేట్ సంస్థల మీదనే ప్రేమ ఎక్కువ ఉన్నట్టుగా కనబడుతుందన్నారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రం పేరు కూడా పలకలేని పరిస్థితిలో ఉన్నామని బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు ఆకిటి లింగయ్య భీమ గాని గణేష్, జంజరాల సైదులు, మంత్రాల మంగమ్మ జంజరాల ఉమా, మాలే భార్గవి, మండల నాయకులు నలపరాజు యాదయ్య, బొల్లెద్దు నాగయ్య, పల్లె సైదమ్మ, కడారి లింగయ్య, దొంగరి నవీను, నరేష్, కిరణ్‌పాల్గొన్నారు.



**వేములపల్లి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మాజీ వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన శశిధర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్ నిరసనగా మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, తెలంగాణకు ప్రాధాన్యకపోవడం సరైనది కాదన్నారు. తెలంగాణకు బడ్జెట్లో తీవ్ర అన్యాయం చేశారన్నారు. బిజెపి నుంచి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు బడ్జెట్లో తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, వడ్డగాని సైదులు, పుట్టల సైదులు, అని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, వీరయ్య, వెంకటేశ్వర్లు, నారాయణ, వెంకన్న ,లింగయ్య ఇతరులు పాల్గొన్నారు.

**దామరచర్ల :** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపించిందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాలోతు వినోద్ నాయక్ అన్నారు. దామరచర్ల లోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చూపించిందని, కనీసం తెలంగాణ పదాన్ని ఎత్తడానికి కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చొరవ చూపలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పాపా నాయక్,దయానంద్, కోటి రెడ్డి, ఎర్ర నాయక్,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ముఖేష్‌కు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల

పేగువ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ నగదు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన బెల్లపు ముఖేష్ గత కొంత కాలంగా పేగు వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు సిరిపంగి శంకర్,బెల్లి తిరుమలేష్,చుక్క రాజు సిరిపంగి మధు,ఒర్సు శ్రీధర్,సిరిపంగి మహేందర్, లవకుమార్, నిఖిల్, నితిన్, రూపని నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## గందరగోళంగా తెలంగాణ కుల గణన సర్వే

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కులగణన సర్వే ఫలితాలు గందరగోళం గా ఉన్నాయని ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి అన్నారు. సోమవారం స్థానికంగా అయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ జనాభా తగ్గిందని చూపడం సరైంది కాదన్నారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52 శాతం గా ఉన్నట్టు పేర్కొన్నారు ప్రస్తుతం కుల గణనలో బీసీల జనాభా 46. 25 శాతం చూపించేంది ఏమిటదని ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, ఓసి,ల జనాభా పెరుగుదలతో బీసీ జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపించడం ఏంటదని ప్రశ్నించారు. 2011 తెలంగాణ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 3.7 కోట్లు సర్వేలో 3.54 కోట్ల మందిగా లెక్కించారని, బీసీ జనాభాను ఈ సర్వేలో తప్పుడు తడకలుగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంఖ్యలు తక్కువగా చూపించి వారి రాజకీయ హక్కులను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన మండిపడ్డారు. ఈ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి పూర్తి పారదర్శకతతో నిజమైన ఘనంగాలను వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అరుణోదయ విలీన సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడటౌన్



స్థానిక లాల్‌బంగ్లాలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ సూర్యాపేటలో జరిగే రెండు అరుణోదయల విలీన సభను జయప్రదం చేయాలని ప్రజాచైతన్య వేదిక కన్వీనర్ రాయపుడి వెంకటేశ్వరావు (చిన్ని) పిలుపునిచ్చారు.సోమవారం విలీనసభకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. అరుణోదయ సంస్కృతిక సమాఖ్య దోపిడి, పీడన, అణిచివేత, అసమానతలకు వ్యతిరేకంగా అర్థ శతాబ్ద కాలంగా ఆడి పాడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, పోకల మైసయ్య విజయ్, వీరబాబు, సురేష్, నాగేష్, రవితేజ, సైదులు, ఖాసిం, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకునేది బీటీఎల్ గ్రూప్

నవతెలంగాణ-చిలుకూరు

ఆపదలో ఉన్న వారిని ఆదుకునేది కేవలం బీటీఎల్ గ్రూపు మాత్రమేనని ఆ గ్రూపు సభ్యులు సోమవారం తెలిపారు. మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన రమణ మహేష్ ఆరోగ్యరీత్యా బాగా లేకపోవడంతో బేతవోలు గ్రామానికి చెందిన బీటీఎల్ గ్రూపులో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని బీటీఎల్ గ్రూపు సభ్యులు తెలియజేయగా గ్రామానికి చెందిన అందరూ తమకు తోచిన సహాయం అందించాలని గ్రూపులో సూచించారు. వెంటనే స్పందించిన గ్రామస్తులు రూ.28,900 జమ చేశారు.దీంతో ఈ డబ్బులను బీటీఎల్ గ్రూపు సభ్యులైన బెక్కం వెంకటేష్, వీరబాబు, భరత్, నవీన్, ఎస్‌కె.నాగుల్ రమణమహేశ్‌కు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఒత్తిడి లేని నాణ్యమైన విద్యనందించాలి

- లిటిల్‌బర్డ్ ప్లే పాఠశాలను ప్రారంభించిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

విద్యార్థులకు ఒత్తిడి లేని నాణ్యమైన విద్యనందించాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో గోరుగంటి శృతి యజమాన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ బర్డ్‌ప్లే ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యనందించాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాలకు సమీప దూరంలో నూతన పాఠశాలకు తమ పిల్లలను పంపించి కార్పొరేట్ స్థాయిలో విద్యను పొందాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ , పీఏసీఎస్ మాజీ చైర్మెన్ కనకట వెంకన్న ,మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగ సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, బండపల్లి సాగర్, రమేష్ వెంకన్న, రకరకంటి వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

## లాస్య కలెక్షన్ డ్రెస్సెస్ దుకాణం ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్




పట్టణంలోని లింగగిరి రోడ్డు నందు సోమవారం సూర్యాల్యాబ్ గంటా నాగరాజు రాని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లాస్య కలెక్షన్స్ డ్రెస్సెస్ షాపును ఎస్‌వీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోతి శరణి సంపత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లేటెస్ట్ టెక్నాలజీ ద్వారా కంప్యూటర్ సహాయంతో డిజైనర్స్ ఫ్రాక్స్ లెహంగానే మోడల్‌బ్లౌజులు డ్రెస్సులు శుభకార్యాలకు కావాల్సిన డ్రెస్సులకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా హుజూర్‌నగర్‌లో షాపును ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు.వినియోగదారులకు సరసమైన ధరల్లో విక్రయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 25వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జి సులువ చంద్రశేఖర్, దగ్గుపాటి బాబురావు, శివశంకర్, పారా సాయిగోపి, బొల్లెద్దు అరుణ్ పాల్గొన్నారు.




## మా ఊరి గుడి ,చెరువుల పై మాకు హక్కు ఉండాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

' మా ఊరి సోమప్ప గుడి, గ్రామ ఊర చెరువుల పై మా గ్రామ ప్రజలకు హక్కు ఉండాలి'అని మండలంలోని బురుగుల తండా గ్రామ ప్రజలు సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూర్గుల తండా గ్రామంలో కొలువై ఉన్న పురాతనమైన శివ క్షేత్రం సోమప్ప దేవాలయం పై మా గ్రామ ప్రజల కు హక్కులు ఉండాలని గ్రామంలోని ఉర చెరువు పై గ్రామ ప్రజల పెత్తనం ఉండాలని, గతంలో గ్రామ ఊర చెరువు నీటి సంఘం చైర్మెన్ గా నాలుగు పర్యాయాలు బూర్గుల తండావాసులే పనిచేశారని, చెరువు తూము ద్వారా సుమారు 150 ఎకరాలు పైగా పారుగంత తమ గ్రామ రైతులకు ఉపయోగపడుతుందని అట్టి చెరువుపై మా గ్రామ ప్రజలకు హక్కు లేకపోవడం బాధ కలుగుతుందన్నారు. ఎలాగైనా తమ గ్రామ ప్రజలకు హక్కు ఉండాలని కలెక్టర్ కు నివేదించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని సోమప్ప దేవాలయము పై గ్రామ ఊర చెరువు పై తమ గ్రామ ప్రజలకు హక్కులను కల్పిస్తూ సరిహద్దుల మీద స్పష్టతనిస్తూ బూర్గుల తండా గ్రామ ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు మాలోత్. నాగు నాయక్, వినోద్, రమేష్, గోవింద్, శంకర్, భాస్కర్ ,నాగు, లక్ష్మణ్, కేతావత్ బుజ్జి ,మాలోత్ లీల, రాహుల్, అశోక్, నవీన్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎన్నికల సమయంలో వికలాంగులకు రూ.6వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం వెంటనే అమలు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు గుండాల కొమరయ్య డిమాండ్ చేశారు. సోమవారం పింఛన్లపై ఇచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్లతో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వినతి పత్రాన్ని ఎంపీడీవో శేషుకుమార్‌కు అందజేసి మాట్లాడారు. కార్యాలయం ముందు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత విస్మరించారని, ప్రభుత్వ వైఖరి కారణంగా తాము రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సి వస్తుందన్నారు. సదరం క్యాంపులు మండల కేంద్రాల్లో నిర్వహించాలని, బ్యాంకు లింకేజీ లేకుండా వికలాంగులందరికీ రూ.10 లక్షల సబ్సిడీలోన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈధర్నాకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నరేష్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, వెంకటేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు చర్యలు చేపట్టాలి

- ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న అన్ని స్కూల్స్, సంక్షేమ హాస్టళ్లలో మాత్రలు వేయించాలి. తీసుకొని వారికి తిరిగి 17న అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,0,1560 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డేలో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలకు, వివిధ కారణాల వల్ల ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించి మాత్రలు అందించాలని తెలిపారు.1 సం. పిల్లలకు 1/2 (ఆఫ్ టాబ్లెట్) 2నుండి మూడేండ్లలోపు పిల్లలకు ట్యాబ్లెట్లును పిండి చేసి అందించాలని, 3 నుండి 19ఏండ్ల పిల్లలకు నేరుగా ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. కడుపులో నులిపురుగుల ఉండటం వల్ల తిన్న ఆహారం వంటబట్టక పిల్లలు రక్త హీనతకు గురవుతారని మాత్రలు వేసుకోవడం వల్ల నులిపురుగుల చనిపోతాయని, ఆహారం మంచిగా జీర్ణం అయి పిల్లల ఎదుగుదల బావుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కోటాచలం, డిఇఓ అశోక్, డి డబ్ల్యూ నరసింహారావు, ఏంటి ఈ పి డాక్టర్ నజియా, డిప్యూటీ డిఎంహెచ్ఓ కోదాడ జయమనోరి, డిఎస్‌సిడిఓ కే లత, ఇండస్ట్రీయల్ సీతారాం, పీడీ మెప్మా 3 రేణుక మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి, హుజూర్‌నగర్ రమాదేవి , కోదాడ యాకుబ్, పాషా, నేరేడుచర్ల కమిషనర్లు పాల్గొన్నారు.

# అమర వీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తా

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



ఎర్రజెండా పట్టి అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తానని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు అన్నారు. ఇటీవల సంగారెడ్డి జిల్లాలో జనవరి 25-28 తేదిల్లో జరిగిన రాష్ట్ర మహా సభలో పెన్ పహాడ్ మండలం నుండి మొట్ట మొదటి సారిగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా సోమవారం పెన్ పహాడ్ మండలం భక్తాళ్ళపురం గ్రామంలో చైతన్య వేదిక,పౌర స్పందన వేదిక సంయుక్తంగా తనకు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భక్తాల్లపురం గ్రామం నుండి విద్యార్థి ఉద్యమం నుండి జీవితాన్ని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 30 ఏండ్ల తరబడి విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, పేదల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం వల్ల ప్రజలకు దగ్గర కావడం జరిగిందన్నారు.పెన్‌పహాడ్ మండలంలో పది ఏండ్ల పాటు ప్రతి గ్రామంలో భూమి, కూలీ పోరాటాలకు ప్రత్యక్షంగా ముందు వరుసలో ఉన్నానని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో 2001లో 72,73, సర్వే నెంబర్ గల 18 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎర్రజెండాలు పాతి సుదీర్ఘ కాలంగా జరిగిన ఇండ్ల స్థలాల పోరాటంలో 382 మంది నిరుపేదలకు ఇళ్ళ పట్టాలు ఇప్పించి పక్కా గృహాలు నిర్మించే వరకు జరిగిన పోరాటాలంలో ముందు వరుసలో ఉండి కేసులు, జైలు జీవితం కూడ అనుభవించడం జీవితంలో మరిచి పోలేని పోరాట అనుభవం ఉందన్నారు. రానున్న కాలంలో పెన్ పహాడ్ మండలంలోతో పాటు జిల్లాలో పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోసం, కార్మికులకు కనీస వేతనాలు, స్కీం వర్కర్ల సమస్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వం పై వత్తిడి చెసే కార్మిక, కర్షక ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు.అంతకు ముందు గ్రామంలో ఎర్రజెండా పట్టి అమరులైన వారి స్మారక స్తుపాలకు నెమ్మాది పూల దండలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ చింతం వేంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు నల్లపు రామ్మూర్తి, యాటా ఉపేందర్,జుట్టుకోండ గణేష్, నెమ్మాధి ఆడివయ్య, మచ్చ లింగయ్య, బుస్సా వీరయ్య, పోకల గురవయ్య, ఇరుగు రమేష్, గోపాల్ దాస్ శ్రీరాములు, నెమ్మాది పీరయ్య, పసుపు లేటి రమేష్ , గోపాల్ దాస్ వీరయ్య, వెంకన్న, బచ్చు రవి, నాగవెల్లి రాజేందర్, నెమ్మాది నవీన్, నెమ్మాది కిరణ్, గంధం గణేష్, నెమ్మాది శివకుమార్, గోపాల్ దాస్ నాగార్జున,ఇరుగు రాములమ్మ, సౌభాగ్య, నల్లపు సతీష్, నెమ్మాది సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గ్రాండ్‌టెస్ట్ విజేతల పేర్లను సోమవారం సూర్యాపేట జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్ మీడియాకు వెల్లడించారు.ఈ గ్రాండ్ టెస్టులో ఆరు మండలాల నుంచి 95 మంది పదవ తరగతి విద్యార్థులు గ్రాండ్ టెస్ట్‌లో పాల్గొన్నట్లుగా తెలిపారు.మొదటి బహుమతి జెడ్పీహెచ్ఎస్ పాలవరం మట్టపల్లి పల్లవి, రెండవ బహుమతి టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ మునగాల (నెమలిపురి కాలనీ) వల్లపుదాసు స్టాలిన్ , మూడవ బహుమతి జెడ్పీహెచ్ఎస్ నడిగూడెం షేక్ నజిమిన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచినట్లుగా తెలిపారు. గ్రాండ్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘును ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రఘు మాట్లాడుతూ త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

## జన విజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మునగాల

జన విజ్ఞాన వేదిక నూతన సంవ త్సర సైన్స్ క్యాలెండర్-2025ను సోమవారం మేడ్చల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నంద్యాల కోటిరెడ్డి ఐపీఎస్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ప్ర ముఖ భారతీయ సైంటిస్టుల ఆవి ష్కరణలతో నూతన సంవత్సర సైన్స్ కాలెండర్‌ను తీసుకురావడం హర్షించదగ్గ విషయమన్నారు.విద్యార్థులలో శాస్త్రీయ స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్న జనవిజ్ఞానవేదిక నాయకులను అభినందించారు.జనవిజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు



మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రముఖ సైన్స్ ప్రచార సంస్థగా భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలతో కూడిన ఈ సైన్స్ క్యాలెండర్‌ని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రయివేటు విద్యాసంస్థలకు ఉచి తంగా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు ముప్పా శ్రీనివాస్,రాష్ట్ర కమిటీ ట్రెజరర్ పిట్టల నాగరాజు,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కమిటీ ట్రెజరర్ జెన్ని పాల్గొన్నారు.

## నిక్షయ శివర్ క్యాంప్ ఏర్పాటు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కోడూరు గ్రామంలో సోమవారం ప్రత్యేక నిక్షయ శివర్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ప్రరీక్షలని నిర్వహించారు.

## చిట్టి రకం వరి సాగు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

- శ్రీధర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-నేరేడుచర్ల



వరిచిట్టి రకాన్ని సాగుచేసిన రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామంలో వరి పొలాలను పరిశీలించారు. సీడ్ పార్క్ కంపెనీకి సంబంధించిన చిట్టి రకాన్ని సాగు చేస్తున్న రైతుల పొలాలను సందర్శించారు. నవంబర్ చివరి వారం లేదా డిసెంబర్ మొదటి వారంలో నారు పోసుకున్న రైతులలో తల్లి కర్రలు మరియు పిల్ల కర్రలు ఈనడం జరుగుతున్నదని,ఈ సమస్యని జిల్లా వ్యవసాయ అధికారి గుర్తించారు. సమస్య పరిష్కారం కొరకు శాస్త్రవేత్తలను పిలిపించడం కొరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని తెలిపారు. సంబంధిత విత్తన కంపెనీ వాళ్ళని కూడా పిలిపించి రైతులకు తగిన న్యాయం చేసేటట్లు చర్యలు తీసుకుంటారని తెలిపారు. చలి కారణంగా కూడా ఈ రకంగా తల్లి కర్రలు మరియు పిల్లకర్రలు ఈనె అవకాశం ఉందని తెలిపారు. సమస్య పరిష్కారానికి తగిన మోతాదులో నత్రజని, పొటాష్ ఎరువులను వాడాలని రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండలం వ్యవసాయ అధికారి డా షేక్ జావేద్, కల్లూరు క్లస్టర్ ఏఈఓ స్నేహలత బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి రాక ముందే..

# సురువైన ఎండలు

నవతెలంగాణ-మునగాల

ఫిబ్రవరి నెల ప్రారంభంతోనే ఎండలు సురువైనాయి.ముందస్తుగానే ఎండా కాలం రావంతో ప్రజలు బెంగపడుతున్నారు.రాత్రి వేళ్ళలో కూడా చలి తగ్గు ముఖం పట్టి వుక్కపోతలు ఆరంభమయ్యాయి.ఇండ్లలో ఫ్యాన్లు ఆగకుండా గిరగిర తిరుగుతున్నాయి.కొందరు ఏసీలను కూడా ఆన్ చేస్తున్నారు.ఉదయం మంచు కురుస్తుంది.అంతలోనే మాయమై మిలమిల ఎండలు కాస్తున్నాయి.ఈ వాతావరణ పరిస్థితులు విచిత్రంగా వున్నాయని పాతకాలం మనుషులు విస్తుపోతున్నారు. వాతావరంలో మార్పుల కారణంగా ప్రజలు తిప్పలు పడుతున్నారు. వానాకాలంలో అతిగా వర్షాలు వరదలు. వేసవిలో దంచి కొడుతున్న ఎండలతో ప్రజలు సతమతమవుతున్నారు.వానలు కురవాల్సిన సమయంలో వానలు కురవడం లేదు.చలికాలంలో ఎండలు వెంటాడడంతో మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇంచు మిం చుగా మార్చి చివరివారంలో లేదా ఎప్రిల్ నెలలో మొదటి వారంలో ప్రారంభం కావాల్సిన ఎండలు ముందుగానే మొదలయ్యాయి.ఇప్పటికే పగటి ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్ నమోదవుతు న్నట్లు వెదర్ రిపోర్టు సూచిస్తుంది .ఇప్పుడే ఎండలు ఈ స్థాయిలో ఉంటే రానురాను ఏ రేంజ్‌లో వుంటాయోనని ప్రజలు ఆందోళ న చెందుతున్నారు.రాబోయే ఎండకాలాన్ని దృష్టిలో వుంచుకొని ప్రజలు ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నారు.మూలన పడేసిన కూలర్లను బయటకు తీస్తున్నారు.వేసవికాలాన్ని దృష్టిలో వుంచుకొని ఎలక్ట్రానిక్ షాపు యజమానులు ఏసిలు.కూలర్ల అ మ్మకాలకు సిద్దమౌతున్నారు.దుకాణాల్లో కూలర్లు స్టాక్‌లు పెడుతున్నారు.ఇప్పటి నుంచే ఎండలు ముదురితే నీటి ఎద్దడి తప్పదని రైతులు తెలుపుతున్నారు. నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో బోర్లు బిక్కిపోతాయంటున్నారు.సాగు చేసిన వరి పంటలు ఎండిపోయే అవకాశం వుందటున్నారు.గత మూడు నాలుగు రోజులుగా విద్యుత్ వినియోగం కూడా పెరుగు తున్నట్లు సమాచారం.సాగర్ ఆయకట్టు పరిధిలో విద్యుత్ వాడకం పెరగపోయినా నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో విద్యుత్ అవసరాలు పెరిగాయి. మండలంలోని నర్సింహుల గూడెం సబ్‌స్టేషన్ పరధిలో 30శాతం వరకు విద్యుత్ వినియోగం పెరిగిందని ట్రాన్స్‌కో అధికారులు తెలుపుతున్నారు.గతేడాదిలో రికార్డు స్థాయిలో ఎండలు కొట్టాయి. 103 ఏండ్ల కింద అంటే 1921లో రికార్డయిన ఉష్ణోగ్రతలు 2024లో మరోసారి నమోదయ్యాయి.తిరిగి ఈ ఏడు కూడా ఎండలు భయంకరంగా వుంటాయోమోనని ప్రజలు జంకుతున్నారు.



## ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకుందాం

- టీపీటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పాని కృష్ణారెడ్డి,టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య

నవతెలంగాణ-సూర్యాపేట



వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించు కుందామని టి పి టి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పాని కృష్ణారెడ్డి,టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే .యాకయ్య ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.సోమవారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో టి పి టి ఎఫ్ ,టి ఎస్ యు టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఐక్య సమావేశం టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ సోమయ్య టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ రామ నరసయ్య అధ్యక్ష వర్గంగా జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గత ఆరు సంవత్సరాల కాలంలో అలుగుబల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయుల పక్షాన నిలబడి నిరంతరం విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో తమ గొంతును వినిపించారని పేర్కొన్నారు. నిజాయితీగా ,నిబద్ధతగా ఉపాధ్యాయుల పక్షాన నిలబడ్డారని తెలిపారు. విద్యా రంగంలో నెలకొన్న అనేక సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల కోసం కృషి చేశారని చెప్పారు. మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుల బదిలీలు, సర్వీసులు కోసం,010 వేతనాల అమలుకు కృషి చేశారని తెలిపారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సంబంధించిన 12 నెలల వేతనాలు ప్రసూతి సెలవుల మంజూరి చేయించారని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగ ,ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఉన్నత విద్య సంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల సత్వర భర్తీకై అనేకమార్లు శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారని వివరించారు.పాఠశాలలో స్వచ్ఛ కార్మికుల నియామకానికై కృషిచేసి విజయం సాధించారని తెలిపారు .2020 పిఆర్సి లో కాంటాక్ట్ ఉద్యోగులకు 30 శాతం జీతాల పెరుగుదలకు కృషి చేశారని పేర్కొన్నారు. మరోమారు అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న ,టిపి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బిక్షం, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాస్, బాధ్యులు బి ఆడం, వి రమేష్, సిహెచ్ రమేష్, డి లాలు ,సిహెచ్ వీరారెడ్డి, ఆర్ శ్రీను, బి ఆనంద్, ఎస్ సైదా, డీ బిక్షం పాల్గొన్నారు.

## క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది

- సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్

నవతెలంగాణ-కోదాడటౌన్



క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే.సురేష్ అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 4 అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ గంటా నాగమణి, డాక్టర్ జూకూరి సంజవ్‌కుమార్‌తో కలిసి న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు కేన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేపించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధి ముదరకముందే ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుందని తెలిపారు. మహిళల్లో బ్రెస్ట్ కేన్సర్, సర్వేకల్ కేన్సర్ గురించి వివరించారు. పురుషుల్లో ధూమపానం, మద్యపానం, పొగాకు, మత్తుపదార్థాలు వాడటం వ్యాయామం లేకపోవడం వంటి అలవాట్ల వలన కేన్సర్ మహమ్మారి సోకుతుందన్నారు.సరైన జీవనశైలితో జీవనవిధానంలో మార్పులతో క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు.కేన్సర్ వ్యాధిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్‌ఆర్‌కె.మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు, కేవీ.చలం, దొడ్డ శ్రీధర్, ఉయ్యాల నర్సయ్య, మురళి, మోషు, దావీద్, మంద వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ :** క్యాన్సర్ వ్యాధి సోకకుండా అప్రమత్తంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ లు అన్నారు అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని వారు మాట్లాడారు. లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ యశ్వంత్ మాట్లాడుతూ కేన్సర నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.కేన్సర్ వ్యాధిపట్ల అవగాహన కల్పించారు కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, రవికుమార్, కుక్కడప్పు బాలకృష్ణ నట్టే సత్యనారాయణ,ఏజీపీ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

**నవతెలంగాణ-మోటకొండూరు**



తప్పుడు కూతలు కూస్తూ వాట్సాప్ గ్రూప్‌లో 2 రోజులుగా ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వారి ప్రతిష్టకు భంగం కల్గిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగపురం మల్లేష్, పార్టీ శ్రేణులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బడ్జెట్‌లో ఉపాధి హామీకి మొండిచేయి

**నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం**

కేంద్రం ప్రభుత్వం ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి మొండి చేయి చూపిందని సీపీఐ(ఎం) విమర్శించింది.ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదలచేశారు.గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసుకుంటూ కనీస అవసరాలు తీర్చుకుంటున్న పేదలకు కేంద్రం తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు.కేవలం 86 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడం వలన గ్రామీణ పేద కూలీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి,సర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, దొంతగాని పెద్దులు, తుమ్మల నర్సిరెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,. జిల్లా కమిటీ సభ్యులు మల్లేపల్లి లలిత, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఫీట్ల రాములు,చింతకాయల నరసింహ,ఐత రాజు గాలయ్య,జనిగల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేదలకు నిరాశ కలిగించిన కేంద్ర బడ్జెట్

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గ్రామీణ పేదలకి నిరాశ కలిగించిందని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు అన్నారు.ఆలేరు మండల కేంద్రంలో సోమవారం ఏసిరెడ్డి భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50,65 345 లక్షల కోట్ల బడ్జెట్ గ్రామీణ పేదలకు కార్మికులకు కర్షకులకు వ్యవసాయ కూలీలకు మహిళలకు విద్య వైద్యానికి రాయితీలు తగ్గించారన్నారు. మోడీ ప్రభుత్వం బడ్జెట్లోనూ అన్ని వర్గాలను ప్రజల వ్యతిరేకించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఆలేరు మండలంలో ప్రతి గ్రామంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇస్తానని పేరుకు మాత్రమే పేర్లు చదివారని పేర్కొన్నారు. సంవత్సరానికి ఉపాధి హామీ పనిచేసిన కడు నిరుపేదలందరికీ సంవత్సరానికి రూ.12,000 ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో ఆ సంఘం మండల కార్యదర్శి గ్యార అశోక్, మండలకమిటీ సభ్యులు చిట్యాల సుధాకర్,ఉగాది చంద్రయ్య, కేతావత్తు లక్ష్మి, గ్యారండాలు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన వ్యక్తి బోగ లక్ష్మీనారాయణ

● మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



నిబద్ధత కలిగిన వ్యక్తి బోగ లక్ష్మీనారాయణ అని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. ఆలేరు పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు భోగ లక్ష్మీనారాయణ మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మాజీమంత్రి ఆదివారం రాత్రి పరామర్శించారు. లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లిన నరసింహులు తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైన నాటి నుండి తన తోటి ఇప్పటివరకు కొనసాగిన లక్ష్మీనారాయణ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.లక్ష్మీనారాయణ నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన సీనియర్ నాయకుడని ఆయన కొనియాడారు. లక్ష్మీనారాయణ కుమారులు వెంకటేష్, సంతోష్, ఇతర కుటుంబ సభ్యులకు మోత్కుపల్లి తమ సంతాపాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మల్రెడ్డి సాంబిరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ నేతశ్రీ బోగ లక్ష్మీనారాయణ ఇటీవల మృతి చెందగా, కుమారులైన బోగ వెంకటేష్,బోగ సంతోష్‌లను స్వగృహంలో ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్ నాయకులు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన ఆయా సంఘాల నాయకులు ఆర్.జనార్ధన్, కల్లెపు అడవయ్య,బేజాడికుమార్,తలారి వెంకటేష్ ఉన్నారు.

## సాగునీరు సాధించడమే లక్ష్యం

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

బీడు భూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి పనిచేస్తుందని జలసాధన సమితి కన్వీనర్ మెట్టు సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం దేవలమ్మ నాగారం గ్రామంలో ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ పై బాగానా ఉండే ప్రాంతాలు సాగునీరు లేక బీడు భూములుగా మారుతున్నాయన్నారు.జలసాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టబోయే ఉద్యమానికి చౌటుప్పల్ పై భాగాన ఉన్న గ్రామాల ప్రజలు జలసాధన సమితికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కంచరకుంట్ల వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డిచ మాజీ ఎంపీటీసీ సురుగు రాజమ్మ,బూడిద జగన్ మోహన్‌రెడ్డి, ఏసూరి నరసింహ,జక్క యాదిరెడ్డి,దోనూరు రాజిరెడ్డి, సుర్కంటి క్రాంతి,సత్తి రెడ్డి,ఏనుగు సత్తిరెడ్డి,బద్దం శివరెడ్డి,వరకాంతం లింగారెడ్డి,సుర్కంటి మల్లారెడ్డి,సిల్వేరు సత్తయ్య,జూపల్లి రాములు,దికచెర్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## దప్పులు అందజేత

**నవతెలంగాణ-రామన్నపేట**

మండలంలోని పల్లివాడ గ్రామ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖకు గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ కల్లూరి సైదమ్మ నగేష్ సోమవారం లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలు మహాసభకు తరలి వెళ్తున్న సందర్భంగా 10 డప్పులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జనపాల లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి మల్లేశం, సింగపంగ నరసింహ, మేడి నరసింహ, జనపాల మల్లయ్య, కర్రే శ్రీనివాస్, సుక్క యాదయ్య, మల్లెపాక చంద్రయ్య, జోగు మల్లయ్య, తోటకూర దుర్గేష్, బొంగు గణేష్, మల్లెపాక నరసింహ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మునిపంపుల గ్రామ కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-రామన్నపేట**



మండలంలోని మునిపంపుల గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని సోమవారం గాదె కృష్ణ, మేడికృష్ణ, బూడిద యాదయ్య, మేడి ముకుందం అధ్యక్షతన ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా గాదే ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా చింత మునిశ్వర్, కార్యదర్శిగా బూడిద మహాలింగం, సహాయ కార్యదర్శిగా యాదాసు రాములు, కోశాధికారిగా బూడిద కిరణ్, గౌరవ అధ్యక్షులుగా మేకల ముత్యాలు, కమిటీ సభ్యులుగా నెంబర్ యాదయ్య, వస్తుపుల ఎల్లయ్య, మేకల అశోక్, బూడిద ముత్యాలు, గంటేపాక లింగయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆలయానికి విరాళం అందజేత

**నవతెలంగాణ-తుర్కపల్లి**



మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మంగళవారం జరగబోయే శ్రీలక్ష్మినర్సింహాస్వామి కల్యాణ మహోత్స వాన్ని పురస్కరించుకుని, స్వామి వారి కల్యాణానికి,ఆలయ అభివృద్ధికి షాషా ప్రాపర్టీస్ ఎండి ఈశ్వర్‌రెడ్డి రూ.30116 విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గుట్టపైకి వెళ్లే దారి మరమ్మతులు చేస్తానని హామీ ఇచ్చారు.కల్యాణానికి సహకరించిన ఈశ్వర్‌రెడ్డి కి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బూరుగు మధుసూదన్ రెడ్డి,నాగాయపల్లి శివరాములు, బొడ్డేలి రాజు,తిరుక్కోలు నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-మోత్కూర్**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సోమవారం, బీటీ రోడ్డు పనులు ప్రారంభంకావడంతో, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులు నాణ్యతగా ఉండాలన్నారు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు, గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి, పార్టీ మండల ప్రధానకార్యదర్శి రాచకొండ బాలరాజుగౌడ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ బొల్లపల్లి వెంకటయ్య, మాజీ కౌన్సిలర్, పురుగులవెంకన్న, కూరెళ్ళ శ్రీరాములు, పల్లె బిక్షం, కూరెళ్ళ ం ా వ ు ు ల ు , మెంటనర్సింహ, కళ్లెం నర్సింహ, ఊరెళ్ళ అంజయ్య, కూరెళ్ళ నరసింహ, కూరెళ్ల యాదయ్య, కూరెళ్ళ ముత్తయ్య, తదితరులు ఉన్నారు.



# 10న మహాధర్నాను జయప్రదం చేయండి

● వ్యకాస రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**నవతెలంగాణ-భువనగిరి**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమనంగా ఉన్నదని, ఈ ప్రజావ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10న సుందరయ్యపార్క్ హైదరాబాదులో నిర్వహిస్తున్న మహాధర్నాలో వ్యవసాయకూలీలు, ఉపాధి హామీ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ అభివృద్ధికి శాపంగా ఉండనున్నదన్నారు. ప్రజల జీవితాలకు, శ్రామికుల బతుకుదెరువుకు శాపంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పోరెట్ అనుకూల కేంద్రబడ్జెట్ బడాబాబుల బొజ్జలను మరింత నింపేలా, మధ్య తరగతి ఉద్యోగులను మభ్యపెట్టే విధంగా ఉందన్నారు. నూతన ఆర్థికవిధానాలను మరింత ప్రమాదకంగా అమలు జరిపేందుకు ఈ బడ్జెట్ ప్రోత్సకరంగా ఉందని తెలిపారు.ప్రధానంగా వ్యవసాయ కూలీలకు, కార్మికులకు, కర్షకులకు, అన్ని వర్గాల తరగతులకు ఇబ్బందులు తెచ్చే ఈ బడ్జెట్‌ను అందరూ వ్యతిరేకించాలని,అందుకు నిరసనగా ఈనెల 10న హైదరాబాదులో జరిగే మహాధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీసభ్యులు జెల్లెలపెంటయ్య, గంగాదేవిసైదులు, రాచకొండరాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్లఅంజయ్య, జూలకంటి పౌల్, జిల్లా సహాయకార్యదర్శులు సిర్పంగి స్వామి, గుంటోజి శ్రీనివాస్‌చారి, సల్లూరికుమార్, కూకుట్ల చొక్కాకుమారి పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి




**నవతెలంగాణ-యాదగిరిగుట్ట**

అసంఘటిత రంగా కార్మికులైన ఆటో డ్రైవర్ల కోసం ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు.సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో జైహనుమాన్ ఆటో డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) సభ్యుల జనరల్ బాడీ సమావేశం తుమ్మల ఇస్తారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకం పేరుతో మహిళలకు బస్సు లలో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటోలలో ప్రయాణికులు ఎవ్వరు ఎక్కకపోవడంతో ఆటో డ్రైవర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12000 ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న నేటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. మరియు సంవత్సరానికి 12000 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా గోరేటి రాములు, గౌరవ సలహాదారులుగా ఎస్కే మన్సూర్‌పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తుమ్మల ఇస్తారి,అధ్యక్షులుగా కళ్లెం సిద్దులు,ఉపాధ్యక్షులుగా నర నాగరాజు, ఆకుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గా గుండ్లపల్లి శీను,సహాయ కార్యదర్శులుగా మల్లెబోయిన బాబు, నల్లమాసు శ్రీను,కోశాధికారి తంతాలపల్లి పాండుతో పాటు ఏడుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పెరబోయిన మహేందర్, ఏఐటీయూసీ యాదగిరిగుట్ట మండల కార్యదర్శి గోపగాని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, యాదగిరిగుట్ట సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు పెరబోయిన బంగారి, రాజపేట మండల కార్యదర్శి చిగుర్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షునిగా ఇంజ మహేశ్‌మాదిగ

**నవతెలంగాణ-భువనగిరి**



యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం.. కాల్వపల్లి గ్రామానికి చెందిన, ఇంజ మహేష్ మాదిగ, తెలంగాణ రాష్ట్ర, ఎంఈఎఫ్ ( మాదిగ ఉద్యోగుల సమాఖ్య) రాష్ట్ర అధ్యక్షుడు, మంద దేవేంద్ర ప్రసాద్‌మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదాద్రి జిల్లా అధ్యక్షుడిగా ఇంజ మహేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి సురేష్ సోమవారం హైదరాబాదులో పద్మశ్రీ మందకృష్ణ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. జిల్లా అధ్యక్షులు ఇంజమహేష్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఇంటిపన్నులు చెల్లించాలి

**నవతెలంగాణ-మోత్కూర్**

ఇంటిపన్నులు చెల్లించి పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ అన్నారు.ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగుస్తున్నందున ఇంటిపన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్సులు 100 శాతం వసూలు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజలకు మున్సిపల్ సేవలు అందించేందుకు సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం

● డీసీసీ అధ్యక్షులు అండం సంజీవ్‌రెడ్డి

**నవతెలంగాణ-భువనగిరి**



దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వంలో నిధులు కేటాయించే విషయంలో పూర్తిగా విఫలమైందని డీసీసీ అధ్యక్షులు అండం సంజీవ్ రెడ్డి తెలిపారు. సోమవారం భువనగిరి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బర్రె జహంగీర్, టీపీసీసీ డెలిగేట్ తంగెళ్ళపల్లి రవికుమార్ ఈరపాక నరసింహ, సలావుద్దీన్, కైరంకొండ వెంకటేశ్వర్లు ,బర్రె నరేష్, శెట్టి బాలయ్యయాదవ్, సోమయ్య లైఫ్ అహ్మద్,బానోతు వెంకట్‌నాయక్, వాసుదేవ్, కొల్లూరి రాజు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను మించిన దైవం లేదు

**నవతెలంగాణ-తుర్కపల్లి**



తల్లిదండ్రులను మించిన దైవం లేదని సహజకవి మెరుగు వెంకటదాస్ అన్నారు.సోమవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ సత్యప్రకాశానంద ఆశ్రమంలో శ్రీ సత్య ప్రకాశానందగిరి స్వాముల వారి 23వ పుణ్య ఆరాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పథకాహారోహణ, సత్య ప్రకాశానంద స్వాముల విగ్రహానికి అభిషేకాలు, గీతా పారాయణం, శ్రీ విష్ణు సహస్రనామం, మాతృ పితృల పూజ, మాతృ పితృ సేవ సంకల్పితులకు సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కులకర్ణి రమాదేవి, గుడిగంటల రాములు, డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ, గడ్డం నరసింహారెడ్డి, వేదానంద స్వామి, యాదగిరి ,నిత్యానంద స్వామి, శోకం వేమన కృష్ణ ,మెరుగు సదానందం, గోధుమ కుంట పోచయ్య, డాక్టర్ శ్వేతా వినోద్, శ్రీలత విద్యాసాగర్, డాక్టర్ సునీత డాక్టర్ అరుణ సాగర్, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి,సహజ కవులు, భక్త బృందం, సామాజికవేత్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## సరస్వతి దేవిగా పూజల అందుకున్న చాముంఢేశ్వరి దేవి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మండలకేంద్రంలో సోమవారం వసంత పంచమి పురస్కరించుకొని, శ్రీ చాముండేశ్వరి, సంతోష్ మాత దేవాలయంలో, చాముండేశ్వరి అమ్మవారు సరస్వతి దేవిగా పూజలు అందుకున్నారు. ఆలయ అర్చకులు ములకల రఘు గోత్రనామాలతో అర్చన చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## చల్లూరు చెరువులో రాజపేట మండల రైతు జేఏసీ నిరసన

**నవతెలంగాణ-రాజపేట**

మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. చల్లూరు గ్రామ పరిధిలో ఉండే చెరువులు మల్లయ్య చెరువు, మల్వాణి చెరువు, చెండాయ చెరువులను నీళ్ల నింపాలని రైతుజేఏసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, గౌరవ అధ్యక్షులు గుంటి మధు సూదన్‌రెడ్డి, ఎస్.గోపాల్‌రెడ్డి, బుడిగ జంగాల జిల్లా అధ్యక్షులు రాజు, భాస్కర్ , కోపరేటివ్ వైస్ చైర్మెన్ కాకల్ల ఉపేందర్, చింతలదాసు, బోగోని ఉప్పలయ్య, నర్సాపూర్, చలవలపల్లి లక్ష్మణ్, నాగపురి పుల్లయ్య భగవాన్‌రెడ్డి, చల్లూరు గ్రామ రైతులు, బీఆర్ఎస్ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి సామల రమేష్, మండల కార్మిక శాఖ అధ్యక్షులు సట్టా విజయ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుంటి కృష్ణ, బీజేపీ బూత్ అధ్యక్షులు గంగు జలంధర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఆముదాల అజయ్, బండపల్లి మధు, ఆర్ సాయి, కోట పవన్, బండపల్లి ప్రశాంత్, గుంటి నవీన్, రేణిగుంట ప్రశాంత, రైతులు అరకాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ గణపురం మార్కండేయ, అరుకాల తిరుపతిరెడ్డి, రేణిగుంట నరసయ్య, సార్ల రాములు,వై.మల్లేశం, బొంత నర్సింలు, రేణిగుంట తిరుపతి, వర్కర్ నర్సయ్య పాల్గొన్నారు.



# లక్ష దప్పులు.. వెయ్యి గొంతుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-యాదగిరిగుట్ట**

ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్‌లో భాగంగా లక్ష డప్పులు వేయి గొంతుకలు ప్రదర్శన, ర్యాలీ వాల్ పోస్టర్ ను ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన లక్షడప్పులు-వేలగొంతుకలు ప్రదర్శన, ర్యాలీకి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి మాదిగ, మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ,ఎంఎస్పీ మండల అధ్యక్షులు సుంచు ప్రేమ్‌మాదిగ,జిల్లా అధ్యక్షులు కొల్లూరి హరీష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గోపి నాగరాజుమాదిగ,మండల అధికార ప్రాతినిధి వద్దిగళ్ళరాజు, మండల ప్రధాన కార్యదర్శి బొల్లంరాం నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పూలేపాక విష్ణుమాదిగ,గ్రామ అధ్యక్షులు బొల్లారం నగేష్ మాదిగ,నాయకులు గురుగుల విజయ్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూరు:** మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు ఆధ్వర్యంలో లక్ష డప్పులు వేల గొంతుకల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగ యాదవ్, ఇటికాల చిరంజీవి, బాలెంల సాగర్, బాలెంల సైదులు, బాలెంల నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ఆలేరుటౌన్:** మండలకేంద్రంలో లక్షల డప్పులు వేల గొంతులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఆఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందుల శంకర్,తటికాయల నరేందర్, కందుల శ్రీకాంత్, గుడేపు మధు, గణేష్,సంగి నవీన్,ఉప్పల్ రాజు, బైరపక ఈసకు,సంగి స్వామి, ఆనందు, రాము, విజయ్, ఆంజనేయులు, నరేష్, గోపాలు, రత్నాకర్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట:** ఈనెల 7న హైద్రాబాద్ నగరంలో నిర్వహించే మాదిగల లక్ష డప్పులు... వెయ్యి గొంతుల మహాసభ పోస్టర్‌ను మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండలకన్వీనర్ నోముల చిరంజీవి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రాణం న్యాయవాది సుక్క శ్రవణ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, నాయకులు నకిరేకంటి రవి, నోముల విష్ణు, మేడి రాజుయ్, మేడి ఆంజనేయులు, నారపాక లక్ష్మణ్, నకిరేకంటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్:** పట్టణకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆ సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి,చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్టు చైర్మెన్ బోయ రామచందర్,ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్‌కుమార్, నాయకులు ఊదరి నర్సింహ, గుడ్డేటి యాదయ్య, బక్క శ్రీనాథ్, ఊదరి వెంకటేశ్‌మహాజన్, బోయ రాము, కట్టెల లింగస్వామి, దొనకొండ కృష్ణ, ఊదరి శ్యామ్‌సుందర్, ఎర్రశంకర్, బర్రెసుధాకర్, గౌతమ్, గణేశ్ పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు, కటౌట్లు తొలగింపు

**నవతెలంగాణ-రాజపేట**



ఎన్నికల కోడ్ అమలుతో రాజపేట మండల కేంద్రంలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీ లను సోమవారం గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. పంచాయతీ కార్యదర్శి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలోని అన్ని ప్రదేశాలలో ఉన్న రాజకీయపరమైన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలను తొలగించారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నవతెలంగాణ-వలిగొండ రూరల్**

మండలపరిధిలోని గోకారం గ్రామంలో సోమవారం వలిగొండ మండల మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు తల్లి గారి దశదినకర్మలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త గుండు దానయ్య, మాజీ ఎంపీటీసీ కుంభం వెంకటపాపిరెడ్డి, గరిశె రవి పల్సం సతీష్, పాలకూర్ల వెంకటేశం, బోళ్ల శ్రీనివాస్, చిలుగూరి సత్తిరెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | ఫిబ్రవరి 04, 2025 | www.navatelangana.com

## మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్, మాజీ కౌన్సిలర్లకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మాజీ కౌన్సిలర్లు దండ హిమబిందు, అరుణ్‌కుమార్, పోలోజు శ్రీధర్‌బాబులను సోమవారం పట్టణకేంద్రంలో లాల్‌కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వార్డులను అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని సంతోషం వ్యక్తంచేశారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముజువర్, ఎమ్‌డి.బాబా, లాల్‌కమిటీ ఇమామ్ అధ్యక్షులు పాశం రామరాజు, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, మలిగె లింగస్వామి, మునుకుంట్ల చందు, అంతటి నరేశ్, మలిగె రమేశ్, యాట సంతు, ఎమ్‌డి.మున్న అజయ్, గౌస్, సలీమ్, జానీ, జాను, అశృత్ పాల్గొన్నారు.

## కిరాణ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా వెంకటేశ్, కార్యదర్శిగా లింగస్వామిగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ కిరాణ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం పట్టణకేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కామిశెట్టి వెంకటేశ్, కార్యదర్శిగా లింగాల లింగస్వామి గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరాణ అసోసియేషన్ సభ్యులు తమను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశిక సత్యనారాయణ, వీసం చంద్రారెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్, ఢిల్లీ శంకర్‌రెడ్డి, కామిశెట్టి భాస్కర్, తడకమల్ల శ్రీనివాస్, రమేశ్, కృష్ణమూర్తి, ప్రభాకర్, ఉప్పల కృష్ణ, మహేందర్‌రెడ్డి, నర్సయ్య, శ్రీను, నర్సింహా, వెంకన్న పాల్గొన్నారు.

## వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

- ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ నెల 3 నుండి 10 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, ఈనెల 8, 9 తేదీలలో ప్రభుత్వ సెలవు దినాలలో ఎలాంటి నామినేషన్లు స్వీకరించడం జరగదని ,ఈనెల 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఏవైనా సందేహాలు ఉన్నట్లయినా లేదా క్లరికల్ సమస్యలకు సంబంధించి అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చుని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం, చట్ట ప్రకారం పాటించాల్సిన నియమ నిబంధనలన్నిటిని అభ్యర్థులు , రాజకీయ పార్టీలు, తప్పకుండా పాటించాలని కోరారు. నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నియమ నిబంధనలు అన్నింటిని తెలుసుకునేందుకు తనతో పాటు, అదనపు కలెక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆమె వెల్లడించారు. ముఖ్యంగా అభ్యర్థుల అఫిడవిట్ సమర్పణ, అన్నేక్సర్ 26, ఫోటోల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిలో పాటించాల్సిన నిబంధనాలను నిర్ధారించడం జరిగిందని ,రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ,అందరూ ఈ నిబంధనలను పాటించాల్సిందిగా ఆమె కోరారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ నియోజకవర్గ పరిధిలో మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ముసాయిదా జాబితా ప్రకారం 24905 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించేందుకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ముందస్తు అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నల్గొండ సమీపంలోని అర్జాల బావి వద్ద ఉన్న మార్కెటింగ్ గోదాంలో ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ విషయమై ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రంపై వివక్ష

- డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్
- పీఎం మోడీ, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మల దహనం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపించిందని డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఆరోపించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి నిరసనగా టీపీసీసీ పిలుపు మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ఆ పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మాత్రమే ఎక్కువ బడ్జెట్ కేటాయించిందని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించకుండా పక్షపాతం వహించిందని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి 26 వేల కోట్ల పన్నులు తీసుకొని బడ్జెట్లో తెలంగాణకి కేటాయించింది గుండు సున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకురి రమేష్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ప్రాంతీయ రవాణా శాఖ డైరెక్టర్ కుసుకుంట్ల రాజిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు గడిగ శ్రీను, బొజ్జ శంకర్, సమద్, కత్తుల కోటి, ఖలీల్, ఇంతియాజ్ హుస్సేన్, పోలే జయాకర్, అల్లి సుభాష్ యాదవ్, ఎండి ఇంతియాజ్, దుబ్బ అశోక్ సుందర్, బీరం కరుణాకర్ రెడ్డి,ఇటికాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం వివక్ష

- రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూయించడం తగదని, దీనిపై కాంగ్రెస్ అవిశ్రాంత పోరాటం చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన మోడీ, నిర్మల సీతారామన్‌ల దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం నుండి ప్రజలు పన్నులు రూపేణా కేంద్రానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుంటే, రాష్ట్రానికి వాటాగా రావాలిసిన నిధులను కూడా కేటాయించక పోవడం అన్యాయం అని పేర్కొన్నారు. ఇది పూర్తిగా బీజేపీ తన రాజకీయ ప్రయోగాలకోసం రూపొందించిన బడ్జెట్ లాగా ఉందని దుయ్యబట్టారు. బీజేపీ తమ మిత్ర రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించి, సమీపంలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు ఎక్కువ బడ్జెట్ కేటాయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన రీజనల్ రింగ్ రోడ్డుకు, రింగ్ రైల్‌కు, మూసీ పునరుజ్జీవానికి, మెట్రో రైలు విస్తరణకు, కొత్త రైల్వే లైన్‌లకు, జాతీయ రహదారులు తదితర వాటికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు వినతి పత్రాలు ఇచ్చినా కనీసం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులతో కలిపి 6 గురు బీజేపీ ఎంపీలు ఉన్నారని వాళ్ళు కనీసం నోరు మెదపకపోవడం శోచనీ యమన్నారు. రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు తక్షణమే రాజీనామా చేయాలని చకిలం డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయించే దాకా కాంగ్రెస్ అవిశ్రాంత పోరాటం చేస్తుందని తెలిపారు. కేంద్రం ఈ విధంగా రాష్ట్రాల పట్ల వివక్ష చూపించడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ, కాంగ్రెస్ నాయకులు కక్కిరెని శ్రీనివాస్, అబ్దుల్ రహీం, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, బైరు శైలేందర్, వీరన్ననాయక్, ఇసర్ అహ్మద్, కోలా నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన బడ్జెట్

- రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకలశ్రీశైలం

నవతెలంగాణ-బొమ్మలరామారం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు ఉందని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీశైలం అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తాన్నమని ప్రకటన చేస్తున్నారే తప్ప ఆచరణలో శూన్యమన్నారు. వ్యవసాయానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ఈ బడ్జెట్‌లో తేలిపోయిందన్నారు. గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్‌లో రూ.10వేల కోట్ల వ్యవసాయ రంగానికి తగ్గించారని ఎరువుల సబ్సిడీలో కూడా రూ 11వేల కోట్ల తగ్గించారని ఆరోపించారు. రైతన్నలు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు రాయితీలు సబ్సిడీలు ఇస్తూ అన్నదాతలను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. బడ్జెట్లో 25శతం వడ్డీ చెల్లింపుకే సరిపోతుందన్నారు. రైతుల బ్యాంకు అప్పులను మాఫీ చేయడంలో శ్రద్ధ చూపని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల బ్యాంకు అప్పులను ఎగ్గొట్టేందుకు అవకాశం కల్పించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు.

## దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని తడకమళ్ళ గ్రామంలో శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ నిర్మాణ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాల ధారణ గురుస్వాములు ఎర్ర శ్రీను, బొజ్జ సైదులు, పొన్నగోని నరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలను తడకమళ్ళ పూజారి భవాని శంకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి .అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జలంధర్ రెడ్డి, చనగాని సైదులు, రమేష్, నారాయణరెడ్డి, అనంతల నాగరాజు, గురుస్వాములు పాడి శెట్టి గిరి, బొజ్జ రమేష్, జిల్లా శ్రవణ్ పోలిశెట్టి చిట్టి, చందు, భాస్కరాచారి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా వెంకటేశ్వరుని కల్యాణం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని అవంతీపురంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరుని శాంతి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది వసంత పంచమిని పురస్కరించుకోని సరస్వతి ఆలయంలో నిర్వహించే అక్షరభ్యాస కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరభ్యాసాలు నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రజలు చేశారు. అవంతీపురంలో నిర్వహించిన శాంతికల్యాణ మహోత్సవం, సరస్వతిదేవి పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అలయ కమిటీ సభ్యులు, రూరల్ పోలీసులు ఏర్పాట్లు చేపట్టారు.

## యువత ఆలోచనలు చేయండి.. నవకల్పనలు సృష్టించండి

- ఆర్‌కే హాస్పిటల్ అధినేత రాజ్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్




యువత ఆలోచనలు చేసి, నవకల్పనలు సృష్టించాలని శ్రీఆర్‌కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ అన్నారు. యంగ్ ఇండియా, యంగ్ లీడర్‌షిప్ కార్యక్రమాన్ని ఆత్మకూర్ మండలంలోని రాయిపల్లి గ్రామంలో వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ డాక్టర్ చావ రాజకుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమారో లక్ష్యంతో యువత ఆలోచించాలని కోరారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించండని, యువత ఆలోచనలకు వారి లక్ష్యాలు సాధించడానికి ఇది ఒక వేదిక అని అన్నారు. యువత ఉచిత పథకాల గురించి ఆలోచన పోవాలన్నారు. ప్రపంచాన్ని శాసించే ఆలోచన రావాలనారు. యువత ఉపాధి .కోసం వెతక వద్దన్నారు. ఉపాధి కల్పించే వాళ్లుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవ స్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్, వైస్‌చైర్మెన్ అంబోజు మల్లేశం, జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్‌రెడ్డి, ట్రెజరీ వెంకట్ రాజుగౌడ్, జాయింట్ డైరెక్టర్ గాజుల వెంకటేష్‌గౌడ్, శ్రవణ్‌రెడ్డి, సంపత్‌కుమార్‌గౌడ్, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ముందుస్తుతోనే వరిలో కంకులు :కేవీకే శాస్త్రవేత్త సురేష్

నవతెలంగాణ-మునగాల



గతేడాది నవంబర్ 15కు ముందు వరి నారుమళ్ళు చల్లటం లేదా వాతావరణ పరిస్థితుల కారణంగానే నాటిన వరిపంటలో కంకులు వస్తున్నాయని గడ్డిపల్లి కెవికే శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ అన్నారు. సోమవారం ఆకుపాముల గ్రామానికి చెందిన కందగట్ల సాంబయ్య రైతు పొలాన్ని కోదాడ ఏడీఏ ఎల్లయ్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు అంకూర్ కంపెనీకి చెందిన శ్రీ-101వరి విత్త నాలను తెచ్చి 20 ఎకరాలలో నాటారని చెప్పారు. ప్రస్తుతం పంట ఇప్పుడిప్పుడే కొద్దిగా కంకులు వస్తున్నాయని రైతు తెలియజేశారని చెప్పారు. ముందస్తుగా నారుమడి వేసు కోవడం ఇంకా వాతావరణంలో మార్పుల వలన పంటలో కంకులు వచ్చే అవకాశం వుందన్నారు. యూరియా ఎకరానికి బస్తా పోటాష్ 25కిలోలు చల్లుకోవాలని సూచించారు. ఇంకా వరి పంటలో అగ్గితెగులు వున్నట్లుగా గుర్తించారు. నివారణకు ఐసోప్రోథ యోలిన్ 300 ఎంఎల్లేదా కాసుగా మైసిన్ 500 ఎంఎల్ లేదా టేబ్యు కొనజోల్ం ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ 80 గ్రాములు ఇంకా ఆజోక్సి స్ట్రోబిన్ ప్లస్ డైఫనో కొనజోల్ 200 ఎం ఎల్ లేదా ట్రోఫీకోనజోల్ ట్రై సై క్లజోల్ 280 ఎంఎల్‌ను ఎకరానికి పిచికారి చేయాలన్నారు. ఇంకా పొలంలో అక్కడక్కడ మొగి ఆకు చుట్ట పురుగును కూడా వున్నట్లు తెలిపారు.నివారణకు కార్టాఫ్ హై డ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లో రాంట్రానిలిప్రోల్ 60 ఎంఎల్ పిచికారీ చేయాలని తెలిపారు. వారి వెంట ఏఓ రాజు వున్నారు.

## 12వతేదీ నుంచి జాతీయ స్థాయి ఎడ్ల పందాలు

నవతెలంగాణ-పెద్దవూర

తిరుమలగిరి సాగర్, పెద్దవూర మండలాల పరిధిలో గల కోనేటిపురం శివారు కుంకుడు చెట్టు తండాలో ఈ నెల 12 వతేదీ నుంచి జాతీయ స్థాయి ఎడ్ల పందాలు నిర్వహించనున్నట్టు తిరుమలనాథ ఆలయం చైర్మెన్ కల్లూరీ వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ దండుబిక్షం తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలనుంచి ఎడ్లు పందాల్లో పాల్గొంటాయన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి రూ. 80వేలు దాత కీర్తి శేషులు పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం పెరుమాళ్ళ సైదులు రంగుండ్ల, ద్వితీయ బహుమతి రూ.60వేలు దాత రమావత్ అక్షిత్ తండ్రి దస్రు-జ్యోతి కుంకుడుచెట్టుతండ, తృతీయ బహుమతి రూ.40వేలు దాత ధనావత్ బాలు నాయక్ మాలోతు హనుమ నాయక్ తిరుమలనాథ రియల్ ఎస్టేట్ మిర్యాలగూడ, నాలుగవ బహుమతి 30,000 ల దాత మంచర్ల లోకా నాయక్ కుంకుడుచెట్టుతండ,ఐదవ బహుమతి రూ.25వేలు దాత రమావత్ రాజేష్ నాయక్ తండ్రి పాండ్య నాయక్ కుడుచెట్టుతండ,ఆరవ వ బహుమతి రూ.20వేలు దాత బి.భాష బత్తాయి వ్యాపారం, కర్నూలు జిల్లా, వారు దాతలు బహుమతులు ఇస్తున్నారని తెలిపారు.ఎడ్ల పందాముల వివరాలకు పాకాల నాగరాజు యాదవ్, 9849438040, రమావత్ గణేష్ నాయక్ 9133641170, దేవాలయ చైర్మెన్ కల్లూరి వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ దండు భిక్షం 9963684529, కార్యదర్శి రమావత్ లచ్చిరాంనాయక్, కమిటి సభ్యులు రమావత్ హేమ్లా నాయక్ పాశం నాగార్జున్ రెడ్డి, తుమ్మలపల్లి సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిపగడాల తిరుమల్ యాదవ్,మేగావత్ దశరథ్, రమావత్ శంకర్ నాయక్ లను సంప్రదించాలని కోరారు.

## 'కుల గణనలో పాల్గొనని వారికి అవకాశం కల్పించాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్రంలో రెండో విడత కులగణన జరిపి కులగణనలో పాల్గొనలేని వారికి అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా 46.25శాతం అని డెడికేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి చూపించడం ఇది బీసీలను మోసం చేయడమేనని అన్నారు. డిసెంబర్ 6 నుండి ఒక నెల వరకు తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన జరిగితే అందులో కొందరు మాత్రమే సమగ్ర కులగణనలో పాల్గొన్నారని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం దీన్ని సీరియస్ గా తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే దీనికి కారణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గనక ఈ సమగ్ర కులగణన ను సీరియస్ గా చేపిస్తే తెలంగాణ రాష్ట్రంలో బీసీల యొక్క జనాభా 56శాతం అని తేలుతుందన్నారు. సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం ఇవ్వాలని కోరారు.

## స్పిన్ ట్రానిక్స్ రంగంలో పరిశోధన ఉపాధి అవకాశాలు ఘనం

- హెచ్ సి యు ఆచార్యులు శ్రీనాథ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పిన్ ట్రానిక్స్‌లో పరిశోధన, ఉపాధి వాణిజ్య అవకాశాలపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు శ్రీనాథ్ మాట్లాడుతూ...వేగవంతమైన సమాచారాన్ని చేరవేయడంతో పాటు డేటా నిక్షిప్తం చేయడంలో అనివార్యమైన దృశ్య స్పిన్ట్రానిక్స్‌కు మంచి భవిష్యత్తు ఉందని వివరించారు. కార్యక్రమంలో డా సత్తిరెడ్డి, డా బిక్షమయ్య, డా రమేష్, డా శాంత కుమారి, ఆదిరెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీటీడీలో మినీ సరస్ ఫెయిర్ 2025

నవతెలంగాణ-క్లాక్‌టవర్




నల్గొండ జిల్లా కేంద్రంలో శివాజీ నగర్ లోని టీటీడీ కళ్యాణ మండపంలో మంగళవారం గ్రామీణ స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన చేనేత హస్తకళల, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం ఈనెల 4 తేదీ నుండి 8వ తేదీ వరకు ఉంటుందని ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిఎం వినోద్, పారాలిగల్ మంచాల నరసింహ, అంజయ్య గీతాబాయి శారద తదితరులు ఉన్నారు.

## మధు మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోతే



దారమల్ల మధు ఆకస్మిక మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే కోదాడ నియోజకవర్గ ఇన్ చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ విచారం వ్యక్తం చేశారు సోమవారం మండల పరిధిలోని నేరడవాయి గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కండక్టర్ వెంకన్న కుమారుని పెద్దకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు ఈ కర్మలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి యూత్ అధ్యక్షులు పాషా పల్చ మల్సూరు బొజ్జి నాయక్ బిక్షం ఉపేందర్ పాల్గొన్నారు.

## లక్ష డప్పులు.. వేలగొంతుల భారీ ప్రదర్శనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు



ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈనెల 7న హైదరాబాద్లో నిర్వహించే లక్ష డప్పులు వేలగొంతుల మాదిగల భారీ సంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాజీ జిల్లాఉపాధ్యక్షుడు పందుల మల్లేష్,ఎంజె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్,దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుర్రాల పరమేష్ కోరారు . సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ను ఏకీభవిస్తూ ఏబిసిడి వర్గీకరణ కు రాష్ట్ర ప్రభుత్వం సంఘీభావం తెలిపి త్వరలోనే వర్గీకరణ చేయాలని కోరారు . ఈనెల 7న హైదరాబాద్ నగరం నడిబొడ్డులో జరగబోయే కార్యక్రమానికి నాంది పలికిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తలపెట్టిన విజయభేరి సభకు మాదిగ, మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు .ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఇతర సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు భీమనపల్లి సైదులు, పందుల భాస్కర్, పృథ్వి దినపత్రిక సంపాదకులు పగడాల నాగయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి యాదగిరి, పందుల నరసింహ, పందుల రాజేష్,ఇరుగు బాలస్వామి, పందుల వీరేశం, ఏర్పుల శ్రీను,పందుల పాండరి, చిలుముల రావణ్, దుబ్బ విజయ్ భాస్కర్, ఏర్పుల గిరి, పందుల రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి



రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుని ఖమ్మం పట్టణంలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళీ,రాష్ట్ర నాయకులు మేనా వెంకన్నల సహకారంతో బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం మర్యాద పూర్వకముగా కలిశారు. రాష్ట్రంలోని చేనేత కార్మికుల సంక్షేమం కొరకు నేతన్న పొదుపు అభయహస్తం, నేతన్న భరోసా, నేతన్న భద్రత వంటి పథకాలు ఫిబ్రవరి 1 నుండి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేయడాన్ని స్వాగతిస్తూ ధన్యవాదాలు తెలిపి స్థానిక చేనేత సంఘం, మండల పరిధిలోని పద్మశాలి సంఘాల పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మంత్రి తుమ్మల సాను కూలంగా స్పందిస్తూ పథ కాలు అమలు చేస్తూనే చేనేత రుణ మాఫీ కూడా వీలైనంత తొందరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘ నాయకులు వంగరి సోమకృష్ణ, వెంగలి మధు, వంగరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కూళ్ల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే వసంత పంచమి పేరుతో అక్రమంగా అడ్మిషన్లను నడుపుతున్న ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం చౌటుప్పల్ ఇన్‌చార్జి మండల విద్యాధికారికి కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఇప్పటికే పాఠశాలలో విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ విద్యార్థుల నుండి వేల రూపాయలను వసూలు చేస్తూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బులే ప్రధాన ఎజెండాగా నడిపిస్తున్న ప్రయివేట్ విద్యాసంస్థల యజమాన్యాలు శ్రీ చైతన్య, అంబిటాస్, శ్రీ గాయత్రి సంస్థలు 2024-25 విద్యా సంవత్సరం పూర్తి కాకముందుకే విద్యార్థుల నుండి ఉచిత అడ్మిషన్ పేరుతో అడ్మిషన్లు ప్రారంభించారని విమర్శించారు. ఇలా చేయడం వల్ల విద్యార్థుల నుండి ముందే సంబంధిత పత్రాలను తీసుకొని తరువాత విద్య సంస్థ యొక్క ప్రవర్తన నచ్చకపోవడం వల్ల వేరే విద్యాసంస్థలోకి వెళ్లడం కోసం ప్రయత్నిస్తే వారిని నానారకాలుగా ఇబ్బంది పెట్టే అవకాశం ఉందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్, నాయకులు రాకేష్, శివ, నందు, అఖిల, శిరీష, ఆఫ్రిన్, ఉన్నారు.

## గంజాయి,డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువజన చైతన్య సదస్సు

- బొమ్మగాని వినయ్ గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట



గంజాయి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఈ నెల 6న పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న విద్యార్థి యువజన చైతన్య సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక 60 ఫీట్ల రోడ్లో కరపత్ర ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాలు మనిషిని అన్నిరకాలుగా నిర్వీర్యం చేస్తుందని, కనీస మానవీయ సంబంధాలను కూడా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. గంజాయి సామాజిక రుగ్మతను రూపు మాపాల్సిన బాధ్యత పాలకులతో పాటు పౌర సమాజం మీద వున్నదన్నారు. ఈ సదస్సులో తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మెన్ వెన్నెల గద్దర్ ,తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, విద్యార్థి, యువజన సమితి రాష్ట్ర బాధ్యులు సలీం పాషా, అరుణ్ కుమార్, కిరణ్ ముదిరాజ్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి జన సమితి నాయకులు ముత్యం, మహేష్, సోహెల్, అమీర్ ఖాన్ గణేష్ నగేష్, హేమలత్, రాఘవ, నరసింహ, మణికంఠ, సాయి పాల్గొన్నారు.

## వస్త్ర వ్యాపారంలో రాణించాలి

- భద్రకాళి టెక్స్‌టైల్స్ ప్రారంభం
- మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు

నవతెలంగాణ-కోదాడటౌన్



వస్త్ర వ్యాపారంలో రాణించాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లిచందర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై శాంసంగ్ ప్లాజా పక్కన ఏర్పాటు చేసిన భద్రకాళి టెక్స్‌టైల్స్‌ను ప్రారంభించి మాట్లాడారు ప్రొప్రైటర్లు రామడుగు శ్రీనివాసరావు, రామినేని భాస్కరరావు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో సరసమైన ధరలకే బ్రాండెడ్ వస్త్రాలను అమ్ముతున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మా ర్కెట్ చైర్‌పర్సన్ వేపూ రి తిరుపతమ్మ సుధీర్, టీపీసీసీ డెలిగేట్స్ చింతకుంట లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, వెంపటి మధు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లీకేజీతో పానీపూరి బండి దగ్ధం

నవతెలంగాణ-తుంగతుర్తి

గ్యాస్ లీక్ అవ్వడంతో మంటలు చెలరేగి పానీపూరి బండి దగ్ధమైన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గిరిజన కుటుంబానికి చెందిన అంగోతు వీరన్న పానీపూరి బండి మెయిన్ రోడ్డుపై నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో పానీపూరి చేస్తుండగా



ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ నుంచి ఒక్కసారే గ్యాస్ లీక్ అవడంతో స్టౌవ్ బర్నాల్ నుండి మంటలు చెలరేగాయి, దీంతో పానీ పూరి బండి అగ్నికి ఆహుతి అయింది. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## జయప్రదం చేయండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఈనెల 7న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన మంద కృష్ణ మాదిగ లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి సోమవారం నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కమిటీ హాల్ వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భారత్ 30 డప్పులను మాదిగ సోదరులకు అందజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఇంటికో డప్పు ఊరికో బండి చొప్పున కదలాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగాల రాములు, మంద శంకర్, %వీక్మూరా% పట్టణ అధ్యక్షులు మంద సుధాకర్ లింగాల గోపాల్ వడ్డేపల్లి నాగరాజు , సిరిపంగి స్వామి, మంద గోపాల్ మంద ఎల్లయ్య,లింగాల ముత్తయ్య,బోడ శ్రీను , మంద నాగరాజు, మంద రవి,గుంతుకల్ల విజయ్ లింగాల రమేష్ మంద మల్లేష్ బోడ శేఖర్ పందుల రాకేష్ మంద మధు మంద భరత్ మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన విద్యార్థులను క్షేమంగా తీసుకొచ్చిన పోలీసులు

- దొరికిన గురుకుల ఆరుగురు విద్యార్థులు
- 10 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

నవతెలంగాణ-కోదాడటౌన్

కనపడకుండా పోయిన ఆరుగురు గురుకుల విద్యార్థులను కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. కోదాడ మండలం దొరకుంట ఆవాస గ్రామమైన నెమలిపురి ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల నుండి 10వ తరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ఆదివారం మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని పాఠశాల నిర్వహకులు ఆదివారం రాత్రి పోలీసులకు సమాచారం అందించారు. పాఠశాలకు చేరుకున్న రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి తోటి విద్యార్థులు, ఉపాధ్యాయుల నుండి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాత్రి నుండి పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. అన్ని పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందించడంతో విజయవాడ



రైల్వేస్టేషన్‌లో ఉన్నారని సోమవారం తెల్లవారుజామున 5గంటలకు సమాచారం అందిన నేపథ్యంలో చేరుకొని ఆరుగురు విద్యార్థులను పట్టుకొని స్టేషన్‌కు తీసుకొచ్చారు. పూర్తిస్థాయిలో వారికి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించామని ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులు పాఠశాల నుండి వెళ్లిపోవడానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారిస్తున్నట్లు తెలిపారు.

**ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నాం-ప్రిన్సిపాల్ ఝాన్సీ**

హాస్టల్లో ఉండేటటువంటి విద్యార్థులను ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూనే ఉన్నాం. ఎవర్ని మందలించలేదు. ఆరుగురు విద్యార్థులు అనుకొని బయటకు వెళ్లారు.వారు వెళ్ళిన దగ్గర నుంచి పోలీస్ కంప్లైంట్ చేసి పోలీసుల సహకారంతోటి అన్నిచోట్ల వెతుకుతూనే ఉన్నాం.సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు విజయవాడలో ఉన్నారని తెలియడంతో పోలీసుల సహాయంతో వారిని అక్కడి నుంచి తీసుకొచ్చాం. మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం... ఇదిలా ఉండగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల తప్పేమీ లేదని మేమే అనుకొని అందరం కలిసి బయటకు వెళ్లామంటూ విద్యార్థులు పేర్కొనడం గమనార్హం.

## ఆలేరులో స్టాప్ లేదంటున్న ఆర్టీసీ కండక్టర్లు,డ్రైవర్లు

**దిక్కుతోచని స్థితిలో ప్రయాణికులు**

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేరుకు మాత్రం అలేరు నియోజకవర్గ కేంద్రం, అందులోనూ మున్సిపాలిటీ ,ఆలేరు నుండి భువనగిరి హైదరాబాద్ మరియు హనుమకొండ జనగాం వైపుల నుండి రావాలన్నా, వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సులలో ప్రయాణికులను ఆలేరులో ఆర్టీసీ బస్సు ఆగదు. స్టాపు లేదంటూ కండక్టర్ డ్రైవర్లు ప్రయాణికులను బస్సు ఎక్కించుకోవడం లేదు. ఆర్టీసీ క్యాంటీన్ నడిచినప్పుడు అన్ని డిపోలకు చెందిన బస్సులు ఆలేరులో ఆగేవి. నేడు ఆర్టీసీ క్యాంటీన్ మూతపడింది. గతంలో అన్ని డిపోలకు చెందిన బస్సులు, ఆలేరు బస్ స్టేషన్, ఆర్టీసీ క్యాంటీన్లోకి వచ్చి డ్రైవర్ ,కండక్టర్లు 10 నిమిషాలు బస్ అగుతుంది. టిఫిన్ చేయగలరు అంటూ వారు కూడా టిఫిన్ చేసేవారు. క్యాంటీన్ ఎత్తేసిన నాటినుండి ఆర్టీసీ బస్సులు ఆలేరు బస్ స్టేషన్ లోకి రావడం లేదు. ఆలేరు కి వరంగల్ రీజియన్ డిపోల బస్సులే ఎక్కువగా అందుబాటులో ఉంటాయి. వాటిలో ఉన్న పల్లె వెలుగులు ఆర్డినరీ, ఆర్డినరీబస్సులు దాదాపు 90శాతం ఎక్స్‌ప్రెస్ బోర్డులు పెట్టి పల్లెటూరి స్టేజీల వారికి అందుబాటులో లేకుండా చేశారు. ఇకపోతే డీలక్స్ ఏమో కానీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు కూడా ఆలేరులో ఆపమంటూ డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులను చానా ఇబ్బందులు పెడుతున్నారు.

జనగాం ,భువనగిరి వివిధ ప్రాంతాలకు కాలేజీకి వెళ్లాలన్న విద్యార్థులకు ఆర్డినరీ బస్సులు లేకుండా పోయాయి. ఇక చీకటి పడితే ఆలేరు రావాలన్న, పోవాలన్న వివిధ ప్రాంతాలలో బస్టాపుల్లో మహిళలు, వృద్ధులు గర్భిణీలు వికలాంగులు గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నిత్య కృత్యం అయిపోయింది.

జిల్లాకు సంబంధించిన యాదగిరిగుట్ట డిపో బస్ పక్కనే ఉన్న ఆలేరు డిపో బస్సులు వచ్చేవి చాలా అంటే, చాలా తక్కువ ప్రభుత్వమేమో ఆర్టీసీ బస్సులో ఎక్కండి ప్రయాణించండి అని అంటున్నారు. వివిధ డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సు లేమో పట్టణంలోకి రాకుండా ,బైపాస్ ద్వారానే నేరుగా గమ్యస్థానాలకు వెళుతున్నాయి. రాత్రి 8 దాటిందంటే భువనగిరి నుండి గాని జనగామ నుండి గాని ఆలేరు పట్టణంలోకి వచ్చే బస్సులే కనుమరుగవుతున్నాయి. గంటల తరబడి మహిళ పురుష ప్రయాణికులు వేచి చేయాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సు రాకపోతే వందల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ వాహనాలలో రావాల్సి వస్తున్న పరిస్థితి నెలకొంది. ఇంత జరుగుతున్న ఆర్టీసీ అధికారులకు పాలకులకు చీమకుట్టినట్లైనా లేదు. బస్సు రాని పరిస్థితులలో కొందరైతే రాత్రి 10 గంటలకు వచ్చే గౌతమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ లో భువనగిరి నుండి ఆలేరుకు వస్తున్న పరిస్థితి ఉంది.



హైదరాబాదు ఉప్పల్ నుండి రావాల్సిన ప్రయాణికులు నేరుగా నాన్‌స్టాప్ బస్సు ఎక్కి జనగామకు టికెట్ తీసుకుని రాత్రి వేళలో బస్సు దిగి చిమ్మని చీకట్లో ఎక్కడో బైపాస్‌లోదిగి కిలోమీటర్లు నడవాల్సిన దుస్థితి నెలకొంది. పరిస్థితుల దృష్ట్యా ఏదో మారుమూల ప్రాంతానికి మధ్యాహ్నం వేళలో, సాయంత్రం లోపే ముందే వెళ్లాలన్నట్లు ఆలేరు కి ప్రయాణికులు రావలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను పలుమార్లు కొన్ని డిపోల మేనేజర్ల దృష్టికి వరంగల్ రీజినల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది.ఆలేరు వీరికి నియోజకవర్గ కేంద్రం గానీ ఎందులోనూ అభివృద్ధి చెందలేదు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే ఆలేరులో అందరూ నాయకులు కలిసి ఒకరోజు బైపాస్ ద్వారా వెళ్లి బస్సులను ఆలేరు టౌన్ ద్వారా మరలిచ్చే ప్రయత్నం చేయాలని, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆర్టీసీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం చేయాలని పట్టణానికి చెందిన బందెల సుభాష్ కోరుతున్నారు.

## కార్యకర్తలను ఇబ్బందులు పెడితే సహించేది లేదు

- ఎస్సీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నాగరిగారి ప్రీతం

నవతెలంగాణ-మోత్కూర్



కార్యకర్తలను ఇబ్బందులు పెడితే సహించేది లేదని, కార్యకర్తలే లేకపోతే పార్టీలే లేవని రాష్ట్ర ఎస్సీ, కార్పొరేషన్ చైర్‌పర్సన నాగరిగారి ప్రీతం అన్నారు. సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కర్యకర్తల సమావేశం స్థానిక ఎల్ఎస్ గార్డెన్స్‌లో మోత్కూరు మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, కార్పొరేషన్ ద్వారా అర్హులైన పథకాలు ప్రతి ఒక్కరికీ అందజేస్తానన్నారు. మొదటి నుండి పార్టీ కోసం పని చేసిన నాయకులకు అండగా నిలిచి వారినే గెలిపిస్తామని ఎవ్వరికీ ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదన్నారు. .తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ మాట్లాడుతూ శ్రీకాంతాచారి ఫొటోకు దండ కూడా వేయని వాడు మన ఎమ్మెల్యే అన్నారు. నా కొడుకుతో పాటు 1000 మంది అమరులు చనిపోతే నీకు రాష్ట్ర గిడ్డంగుల చైర్మెన్ పదవి వచ్చిందన్నారు.పైళ్ల సోమిరెడ్డికి జిల్లా ఉపాధ్యక్షుడు పదవి రావడం సంతోషంగా ఉందని అన్నారు.కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతి కార్యకర్తలకు నేను అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.పార్టీకోసం పనిచేసే కార్యకర్తలను కాదని నిన్న మొన్న వచ్చి పబ్బం గడుపుతున్న నాయకులకే పదవులు ఇవ్వడం సరికాదన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలు ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ నాగరిగారి ప్రీతం, డీసీసీ ఉపాధ్యక్షులు సోమిరెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వల్లంబట్ల పూర్ణచందర్ రావు,కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు అన్నెపు పద్మ సూర్యాపేట జిల్లా నాయకులు,నల్లగొండ జిల్లా నాయకులు,యాదాద్రి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో వికలాంగులకు అన్యాయం

నవతెలంగాణ-రామన్నపేట



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వికలాంగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ విమర్శించారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 0.025 నిధుల కేటాయింపుతో వికలాంగుల సంక్షేమం ఎట్లా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. నోడల్ డిపార్ట్‌మెంట్, వికలాంగుల సాధికారత శాఖకు చేసిన మొత్తం కేటాయింపులో 4 శాతం పెరుగుదల కనిపించినప్పటికీ, వికలాంగుల జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది బడ్జెట్‌లో 758.01 రూపాయలుగా ఉండగా, ప్రస్తుత సంవత్సరంలో 741.80 రూపాయలకు తగ్గించబడ్డాయన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం గుర్తించబడిన వికలాంగుల జనాభాలో కేవలం 3.8 శాతం మందికి మాత్రమే ఈ పథకం వర్తించే మినహాయింపు స్వభావాన్ని పునఃపరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించిందన్నారు. పెన్షన్ హక్కు చట్టాన్ని అమలు చేయాలని, పెన్షన్‌ను రూ.300 నుండి రూ.5000 పెంచాలని, ఆర్పిడి చట్టం ద్వారా గుర్తించబడిన 21రకాల వికలాంగులను చేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సవరణ చేసి వికలాంగులకు 5 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపు, ఇతర డిమాండ్స్ సాధన కోసం ఫిబ్రవరి 10న ఢిల్లీలో వికలాంగుల మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.

## సాంస్కృతిక సమైక్య సంఘాల విలీన సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోతే

ఈ నెల 5న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే రెండు సాంస్కృతిక సమైక్య సంఘాల విలీన సభను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ నాయకులు పొడ పంగి ముత్తయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామములో అరుణోదయ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం వీరాచారి , ఎర్రబోయిన వెంకన్న, కొత్తపెల్లి ఉప్పలయ్య, కొడిదల ఎల్లయ్య, లింగయ్య పాల్గొన్నారు

## డ్రగ్స్,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మోతే



ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు పోలీసు బృందం కళాకారులచే సైబర్ నేరాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై యాద వెంద్రారెడ్డి రోడ్డు ప్రమాదాల గురించి సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ మత్తు మందులు గుట్కా ఆపేందుకు పటిష్టంగా తమ సిబ్బంది పని చేస్తున్నామన్నారు. విద్యార్థినులు సైబర్ నేరగాళ్ల వేధింపులకు గురికాకుండా జాగ్రత్త ఉండాలన్నారు. బ్యాంకు ఖాతా ఏటీఎం వివరాలు ఓటీపీ వివరాలు ఇతరులకు తెలవకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా ఎస్ ఓ శ్రీదేవి పోలీస్ సిబ్బంది పోలీసు కళాబృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు,వేయి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన సభ పోస్టర్ ను తిరుమలగిరి మండల కేంద్రం చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవడానికి తుంగతుర్తి నియోజకవర్గంలోని మాదిగలు పెద్ద ఎత్తున ప్రతి ఇంటి నుంచి డప్పు తీసుకొని స్వచ్ఛందంగా వాహనాలు ఏర్పాటు చేసుకొని హైదరాబాదుకు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను,ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ నాయకులు పోతరాజు సురేష్,డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు కందుకూరి రవి,ఉపాధ్యక్షులు జేరుపోతుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఏపూరి ఎల్లయ్య,కందుకూరి కమలాకర్, జేరిపోతుల కొండయ్య, గోపాల్ దాస్ రంజిత్, పూలబండి బాబురావు,సుంకరి లింగయ్య, పోతరాజు సైదులు,కొమ్ము నరసయ్య, ఫతేపురం వెంకన్న, వనగండ్ల అంజయ్య, కందుకూరి యాదగిరి, కపిల్,నక్కల వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో దొండపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

నవతెలంగాణ-చింతలపాలెం



మండలంలో దొండపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధిలో ముందు ఉందని చైర్మెన్ కలగొట్ల కోటిరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొండపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడంతో పాటు రైతులకు కావాల్సిన ఎరువులు నిత్యం అందుబాటులో ఉంటున్నట్టు తెలిపారు.అనంతరం ఆయన్ను యువరైతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు మల్లెలవెంకటరెడ్డి, మధిర కొండారెడ్డి, మధిర వెంకటేశ్వర్‌రెడ్డి ముత్యం నాగగోపి, సారెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి, శివంగుల రామారావు, మెట్టు నారాయణమ్మ, రైతులు కలగొట్ల రామిరెడ్డి, పంట చిన్న కోటిరెడ్డి, మధిర వెంకటరెడ్డి, భానోత్ రాముల నాయక్, అన్నపురెడ్డి సుబ్బారెడ్డి, గోపిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, దొంగల నాగవేణు, రేపాల రవి, పిట్టల కాశయ్య దొంగల కార్తీక్‌యాదవ్, తది తరులు పాల్గొన్నారు.



## అబద్ధాల పునాదుల మీద అధికారం

- ఎన్నికల ముందు కోతలు.. ఎన్నికల తర్వాత ఎగవేతలు
- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో కూడా అబద్ధాల పరంపరమే కొనసాగిస్తుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు సోమవారం సాయంత్రం పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్నో కోతలు కోసిన రేవంత్ రెడ్డి ఎన్నికల తర్వాత ఎగవేతల పరంపరను కొనసాగిస్తున్నాడని దుయ్యబట్టారు. ఏడాది క్రితం ప్రజాపాలన దరఖాస్తులు మొదలుపెట్టి కుల గణన దరఖాస్తులు వరకు దరఖాస్తులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు నేడు ఆ దరఖాస్తులకు మోక్షం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దరఖాస్తులు లేకుండానే సంక్షేమ పథకాలు అందజేశారన్నారు.11 విడుతల్లో రూ. 73 వేల కోట్లు రైతుబంధు, 13 లక్షల మందికి కల్యాణ లక్ష్మి ఇచ్చిన ఘనత కేసీఆర్ దే నన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేసీఆర్ను ప్రతిపక్షాలను విమర్శించుడే తప్ప ఆయనకు పరిపాలన చేతకాదన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభల సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామసభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్ తదితరాలు అర్హులైన అందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడతారన్నారు. కాంగ్రెస్ నాయకులు పాపం, అధికారులకు శాపంగా మారి సమాధానం చెప్పలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేసేంతవరకు బిఆర్ఎస్ పక్షాన నిలదీస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, ప్రధాన కార్యదర్శి సోముల కేశవరాజు, నాయకులు పెండెం సదానందం, మారం వెంకట్ రెడ్డి, పల్లె విజయ్, రాచకొండ వెంకన్న గౌడ్, గుర్రం గణేష్, అవి రెండ్ల జనార్ధన్, సత్యనారాయణ, కొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను సందర్శించిన ..

## జాతీయ రక్షణ కళాశాల అకాడమిక్ ప్రతినిధులు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రాటజీక్ స్టడీస్ టూర్ లో భాగంగా జాతీయ రక్షణ కళాశాల అకాడమిక్ ఇన్‌చార్జి మేజర్ జనరల్ సామర్ద్ నాగర్ ఆధ్వర్యంలో వివిధ దేశాలకు చెందిన 16 మంది ప్రతినిధులు సోమవారం భూదాన్ పోచంపల్లి లోని టూరిజం మ్యూజియాన్ని సందర్శించారు.చేనేత కళాకారుల నైపుణ్యాలను చేనేత విశిష్టతను స్వయంగా వీక్షించారు. అదేవిధంగా పునర్వి.సాయిభరత్ చేనేత యూనిట్ ను సందర్శించి ఇక్కత్ చీరల తయారీలో నూలు దారం నుండి చీర తయారయ్యే వరకు గల వివిధ దశలను శ్రద్ధాసక్తులతో చూసి, నైపుణ్యతను గమనించి కొనియాడారు. అనంతరం పోచంపల్లి చేనేత సహకార సంఘాన్ని సందర్శించి చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు,అడిషనల్ కలెక్టర్



వీరారెడ్డి, ఆర్డీఓలు, జెడ్పీ సీఈఓలు, ఆర్‌డీడీ చేనేత జౌళి శాఖ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడేవిధంగా కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచిన బడ్జెట్ అని కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడేందుకే కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిందని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్‌రెడ్డి విమర్శించారు. సోమవారం బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ పార్టీ ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం తెలియజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, చిన్నం వీరమల్లు,జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం వెంకట నారాయణ, ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇందిరాల త్రివేణి, తురక వీరయ్య, పంగ.వెంకటి, ఇంటి తిరపయ్య, ముషం శంభయ్య, శీలం వెంకన్న,



హుజూర్‌నగర్‌లో..

పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, రేపాకుల వీరస్వామి, అబ్బురాం తదితరులు పాల్గొన్నారు.



గరిదేపల్లిలో..

**గరిదేపల్లి :** మండల పరిధిలోని వెలిదండ బస్టాండ్ సెంటర్‌లో సోమవారం కేంద్రబడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం ప్రభుత్వం వివక్ష చూపినందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీపీఐ,సీపీఐ(ఎం) నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుల నియోజకవర్గ కన్వీనర్ మేకర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా పార్లమెంటులో కేటాయించిన సంస్థలకు బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం)లకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చింతలపాలెం

వెయ్యి గొంతులు, లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎంజేఎఫ్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి రాకేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టు మిత్రులు, ఎమ్మార్పీఎస్ విద్యార్థి విభాగం మండలంలో ఉన్న మాదిగ జాతి బిడ్డలంతా తమ సంకకు డప్పు వేసుకొని తప్పకుండా హాజరు కావాలనికోరారు.

**గరిదేపల్లి :** మండల కేంద్రమైన గరిదేపల్లిలో సోమవారం లక్ష డబ్బులు వేల గొంతుల సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్క రించారు. కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద బిక్షం, మండల ఎమ్మార్పీఎస్



కోదాడలో...

అధ్యక్షులు పిట్ట పిచ్చయ్య, జిల్లా నాయకులు ఎడవెల్లి బాటసారి, ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు కడప దేవదానం, మాచర్ల రవి, వేణు, రవి, అశోక్, నరసింహ, సిద్ధు, శ్రీను పాల్గొన్నారు.

**కోదాడటౌన్:** ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగఆధ్వర్యంలో హుజూర్‌నగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద లక్ష డప్పులు, వేలగొంతుకల ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ , రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, గంధం పాండు, చీమ శ్రీనివాసరావు, కర్ల కాంతా రావు,ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు మాదిగ, బంక వెంకటరత్నం,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, జాతీయ నాయకులు కర్ల విజయరావు మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి బొడ్డు కుటుంబరావు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ తొలి నామినేషన్ దాఖలు

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్, ఖమ్మం ,నల్లగొండ. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సోమవారం నుంచి ప్రారంభమైన నామినేషన్లలో నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తొలి నామినేషన్ ప్రజావాణి పార్టీ తరఫున. లింగిడి వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

**In The Court of The Mact Cum 1st ADDI Dist And Sessions Judge At Suryapet**
**OP No 199 of 2024**

Between:
కామల్ల లక్ష్మి మరియు ఇతరులు ...పిటీషనర్లు
మరియు
వేమురెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

టు
R1,
వేమురెడ్డి శ్రీనివాసరెడ్డి S/o మాధవరెడ్డి
వృత్తి : RTC డ్రైవర్ R/o HNO.19-20/2 వాసవినగర్ నకిరేకల్, నల్లగొండ జిల్లా

పైన తెలిపిన పిటీషనరు పై గౌరవనీయ కోర్టులో సెక్షన్ 166 యం.వి. యాక్టు 1988 మరియు రూల్స్ 455 ఆంధ్రప్రదేశ్ యం.వి. యాక్టు రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్ట పరిహారం గురించి కేసు వేయడమైనది.

పై కేసులోని మీలోని 1వ వారికి కోర్టు ద్వారా పోస్టు ద్వారా, పంపిన నోటీసు ముట్టక తిరిగి వచ్చినవి. పై కేసు మీ హాజరు నిమిత్తం ది: **05-02-2025** న కలదు. కావున మీరు ఆ రోజున పై కోర్టు యందు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని ఉదయం 10:30 గం॥లకు హాజరు కాగలరు. లేనిచో పై కేసు మీ పరోక్షంలో తీర్పు చెప్పబడును.

(కోర్టు వారి అనుమతితో)
గోండ్రాల అశోక్
అడ్వకేట్,సూర్యాపేట
సెల్: 9490569341

**మహారాజ@ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు: మిర్యాలగూడ**
**OS. NO.88 OF 2024**

మధ్యన:-
1.చల్లా రామయ్య ...వాది
మరియు
తురక శ్రీనివాస్ రావు ...ప్రతివాది

పైన తెలిపిన ప్రతివాది అనువారు నల్గొండ జిల్లా తెలంగాణ రాష్ట్ర వాస్తవ్యులు ఇతని పై, పై దావా లో ప్రతివాది గా చేర్చబడినాడు.

1.కావున పైన తెలిపిన ప్రతివాది గా చేర్చబడిన తురక శ్రీనివాస్ రావు తండ్రి వెంకటేశ్వర్లు అనే అతనికి అనేక పర్యాయములు నోటీసు పంపించినప్పటికీ వారికి అందని కారణంగా ప్రతివాదికి పేపర్ ప్రకటన ఇవ్వడం ద్వారా వారు ప్రత్యక్షముగా కానీ లేక పరోక్షముగా తమ న్యాయవాది ద్వారా కానీ ఏవిధమైన అభ్యంతరములు లేదా ఆక్షేపణలు గాని ఉన్నచో పై కోర్టు లో తేదీ **11-02-2025** రోజున ఉదయం 10:30 నిమిషములకు కోర్టుకు హాజరై అభ్యంతరములు తెలుపగలరు లేని యెడల మీకు ఎటువంటి అభ్యంతరము లేదని కోర్టు వారు భావించి మీకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వగలరని ఈ ప్రకటన ద్వారా తెలియ పరచనైనది.

// కోర్టు వారి అనుమతి తో //
దుగ్గిరాజు శ్రీదేవి,
న్యాయవాది మిర్యాలగూడ.
సెల్ నెం: 9704782312